నేటి దినపత్రిక సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
19 శుక్రవారం, జులై 2024 పేజీలు: 08

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ లాంటివి

నేను మంత్రిని కాను ఎమ్మెల్యేని కాను ప్రజాసేవకున్ని
మైనారిటీల సమస్యలను పరిష్కరిస్తా
కొత్తపల్లిలో ముస్లిం విద్యార్థినీల కోసం మహిళ జూనియర్ కళాశాల నిర్మిస్తాం
జామియా మజీద్ కమిటీ, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంత్రి మండిపల్లికి సన్మానం
అవినీతి లంచగొండితనాన్ని నిర్మూలిస్తాం
రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




వార్త 4 లో

# వైసిపి ప్రభుత్వ హయాంలో సహజ వనరుల దోపిడీ

**లక్షా 75 వేల ఎకరాల భూమి ఆక్రమణ**
**ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున సహజ వనరుల దోపిడీ జరిగిందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆరోపించారు. కడప నగరంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో భూ కుంభకోణాలు, దోచుకోవడం, ఆచుకోవడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగాయన్నారు. ఇందులో భూ దందాలు సహజ వనరుల దోపిడీ ఉన్నాయన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల కోట్ల విలువైన లక్షా 75 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదివరకే శ్వేత పత్రం విడుదల చేశారని మాధవి రెడ్డి తెలిపారు. అలాగే ఇంటి పట్టాల పేరిట వైసీపీ నాయకులు సుమారు పదివేల ఎకరాల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారన్నారు. వైసీపీ నాయకులు తక్కువ ధరతో భూములను కొనుగోలు చేసి జగనన్న కాలనీ నిర్మాణాల కోసం వాళ్లే అధిక ధరలకు ప్రభుత్వానికి విక్రయించారన్నారు. అదే విధంగా ల్యాండ్ టైటిల్ ఆక్ట్ తీసుకొచ్చి రైతులను కొంప ముంచేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. ఇందు కోసం 512 కూడా వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి, దాని స్థానంలో ల్యాండ్ గ్రాఫింగ్ ఆక్ట్ తీసుకొచ్చారన్నారు. ఈ యాక్ట్ పట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 6లో

# పులంపేట టిడిపిలో లొల్లి




**టిడిపి నాయకులకు వ్యతిరేకంగా ప్రచారాలు**
**చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు వినతి**
**డబ్బులు కాజేసారంటూ ఆరోపణలు**
**ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న వైనం**

పుల్లంపేట,మేజర్ న్యూస్‌బీ అధికారంలోకి వచ్చి పట్టుమని నెల రోజులు కూడా కాలేదు. అప్పుడే రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని కొందరు తెలుగుదేశం నాయకుల పై ఆరోపణలు చేస్తూ ప్రచార మాధ్యమాలలో కరపత్రాలు హల్చల్ చేస్తున్నాయి.మొన్న జరిగిన ఎన్నికల్లో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి నుండి డబ్బులు తీసుకొని కొందరు ప్రజలకు పంచకుండా కాజేశారని, వారి వలన పార్టీకి ఎటువంటి ఉపయోగం లేదని, వారిని నమ్ముకుని ముందుకు వెళితే ఇబ్బందులు తప్పవని రైల్వే కోడూరు ఇంచార్జ్ రూపానంద రెడ్డికి సదరు అజ్ఞాత వ్యక్తులు వినతిపత్రం పంపినట్లు కరపత్రాలు దర్శనమిచ్చాయి. అయితే ఈ ఆరోపణలపై పలువురు టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసి తమ పరువుకు బంగారం కలిగించేలా కొందరు వ్యక్తులు కావాలని ఇలా చేస్తున్నారని సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వ్యక్తుల పేర్లతో సహా ఫిర్యాదు చేశారు. మరి ఫిర్యాదు చేసిన వారు, ఫిర్యాదు దారులు చర్యలు తీసుకోవాలని ఇచ్చిన వారు కూడా టిడిపి నాయకులే కావడంతో మరి పుల్లంపేటలో టిడిపి లొల్లి పార్టీ పరువును బజారుకీర్చేలా ఉంది. మరి చూడాలి పార్టీ పెద్దలు ఈ గొడవ పెద్దది కాకుండా చర్యలు తీసుకుంటారో లేక చోద్యం చూస్తారో

**పిర్యాదు పై చర్యలు ఎలా?**

పుల్లంపేట మండలం లో టిడిపి నాయకులు ఇచ్చిన పిర్యాదు తో అసలు దీనిపై ఎలా చర్యలు తీసుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.ఎందుకు అనగా అజ్ఞాత వ్యక్తులు ప్రచారం చేసినట్టు చెపుతున్న ఆరోపణలతో ముఖ్యమైంది ఎలక్షన్‌లో పార్టీ ఇచ్చిన డబ్బులు నాయకులు పంచ కుండా నొక్కేసారని, సొంతగా ఆస్తులు కూడ బెట్టారు అని,ఇదే విషయం పై కొందరు అనుమనితులపై పిర్యాదు చేస్తూ చర్యలు తీసుకోవాలని కోరడంతో ఏమని చర్యలు తీసుకుంటారో అర్థం కావడం లేదు. ఒకటి ఆ ప్రచారం ఎవరు చేశారో తెలియదు, కేవలం అనుమానం మాత్రమే. అందులోనూ ఎలక్షన్ లో డబ్బులు పంచలేదు అని ప్రచారం చేశారనీ, తమ పరువుకు భంగం కలిగి నట్లు కొందరు టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. అయితే ఎలక్షన్లో డబ్బులు పంచ కూడదు అనేది నిబంధన. మరి వారు చేసిన ప్రచారంలో కూడా వీరు డబ్బులు పంచలేదు అని ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఫిర్యాదు దారులు తాము డబ్బులు పంచాము, కావాలనే కొందరు తమపై ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఒప్పుకుంటారా, అలా ఒప్పుకుంటే మొదటికే మోసం వచ్చే పరిస్థితి. ఎందుకంటే ఎన్నికల నిబంధనల ప్రకారం డబ్బులు పంచడం నేరం. మరి డబ్బులు పంచలేదు అని ప్రచారం చేస్తే అది అంత ర్గతంగా పార్టీలో చర్చించుకుని ఎవరైతే అనుమానితులు ఉన్నారో వారిపై చర్యలు తీసుకునేలా ముందుకు పోవాలి కాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే మొదటికే మోసం వచ్చే పరిస్థితి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

**మానిటరింగ్ కమిటీలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్ : దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించా లాని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితు లకు న్యాయంతో పాటు త్వరితగ తిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంద న్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితు లకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు 7లో

# తండ్రిని అంతమొందించిన తనయుడు

ఆస్తిలో వాటా ఇవ్వలేదని హత్య చేశాడు..
కారుతో ఢీకొట్టి హతమార్చిన వైనం..
సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి, సి.ఐ.
కొద్దిరోజులుగా తండ్రి కొడుకుల మధ్య ముదిరిన వివాదం..
కేసు నమోదు చేసిన టూటౌన్ పోలీసులు...



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : కుమారుడి చేతిలో ఓ తండ్రి హతమయ్యాడు. ఆస్తి పంపకాలు చెయ్యకపోగా వాటా ఇవ్వలేదనే కక్షతో కారుతో ఢీకొట్టి హత మార్చాడు. మదనపల్లెలో తీవ్ర కలకలం రేపిన ఈ విషాదకర సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకోగా గురువారం ఉదయం వెలుగుచూసింది.. మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి, రెండవ పట్టణ సిఐ యువరాజు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని నీరుగట్టువారిపల్లె రామాలయం వీధికి చెందిన నీరుగట్టి చిన్నరెడ్డెప్పరెడ్డి (65) వ్యవసాయ రైతుతో పాటు వడ్డీ వ్యాపారం చేస్తుంటాడు. ఈయనకు భార్య చంద్రకళ, కొడుకులు రఘునాథరెడ్డి, శంకర్ రెడ్డిలు ఉన్నారు. కాగా రఘునాథ రెడ్డి గతంలో ఓ ప్రైవేటు కళాశాల లెక్చరర్ గా పనిచేస్తుండగా, శంకర్ రెడ్డి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. కాగా ఉద్యోగం మానేసి ఖాళీగా ఉన్న రఘునాథరెడ్డి ఆన్ లైన్ ట్రేడింగ్ ద్వారా వ్యాపారాలు నిర్వహిస్తూ మొత్తం రూ.16లక్షలు అప్పులు చేశాడు. 6లో

## స్కూల్ స్థలం ఆక్రమణపై విచారణ జరపాలి



కలసపాడు మేజర్ న్యూస్ : బి కోడూరు మండలంలోని జడ్పి హెచ్సి - గోవిందాయపల్లె, పాఠ శాలకు సంబంధించిన సుమారు 4-27 ఎకరాల స్థలాన్ని కొందరు ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డుల యందు నమోదు చేసుకుని,ఆ స్థలంపై బ్యాంకు నుండి రూ.8 లక్షల ఋణం కూడా పొందిన వైనంపై పూర్తి స్థాయి విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై, ఇందులకు సహకరించిన రెవెన్యూ అధికారు లపై చట్టపరమైన చర్యలు తీసుకుని, పాఠశాల స్థలాన్ని అన్యా క్రాంతం కాకుం డా చూడాలని బద్వేలు ఆర్‌డిఓ కార్యాలయం బి.కోడూరు తాసీల్దార్ కార్యాల య అధికారులకు ఫిర్యాదు ఎస్‌టియు నాయకులు పి.రమణా రెడ్డి, సి.రామ చంద్రారెడ్డి, యు.సుబ్రమణ్యం, బి.సుబ్బారెడ్డి, ఎం.రామసుబ్బయ్య, ఎస్.రాజ గోపాల్‌రెడ్డి, వి.వి.క్రిష్ణా రెడ్డి, టి.వెంకట సుబ్బయ్య, రమేష్ రాజా, కె.కుమార్ బాబు, ఎం.బాలఓబయ్య, జి.రాజేంద్రప్రసాద్, రామక్రిష్ణ పాఠశాల పుల్లయ్య, ఉపాధ్యాయులు కె.పద్మ నాభరెడ్డి, ఖదీర్ భాష ఫిర్యాదు చేశారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విశ్వజ్యోతి విద్యార్థుల ఎంపిక




జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 13వ తారీకు జరిగిన రాయచోటి పట్టణంలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ జిల్లా సాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థిని ఏం వైశాలి, పాఠశాల వ్యాయామ మహిళా ఉపాధ్యాయురాలు షాహిన ఎంపిక కావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ మా రెడ్డి తెలియజేశారు. పోటీలలో ఎంపికైన విద్యార్థి ఏం వైశాలిని , వ్యాయామ మహిళా ఉపాధ్యాయు రాలు షాహినాను అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించడం జరిగింది. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిని కలిసిన మార్పూరి రమేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎన్ ఎస్ఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ చౌదరి గురువారం విజయవాడలో ప్రభు త్వ కార్యదర్శి,ఉన్నత విద్యాశాఖ ఐ.ఏ.ఎస్ సౌరబ్ గౌర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ, నియమ, నిభందనలు పాటించని డిగ్రీ కళాశాలల మీద చర్యలు తీసుకొని ఈ ప్రభు త్వంలో విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా విద్యాసంస్థలకు, యాజమాన్యాలకు సలహాలు, సూచనలు ఇచ్చి విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో పేరుకు డిగ్రీ కళాశాల బోర్డు పెట్టి విద్యార్థులకు పాఠాలు భోధన చేయకుండా విద్యార్థులను మోసం చేశారు.ప్రస్తుతం అలాంటి ఉద్దేశ్యం ఉంటే నారా చంద్రబాబు ప్రభుత్వంలో విద్యార్థులకు అన్యాయం చేస్తే సహిం చమని తెలిపారు. కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రాజేష్, నాగరాజు, జ్ఞానదీప్ పాల్గొన్నారు.

## ఫ్యామిలీ రెస్టారెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్: నగర పరిధిలోని వినాయక నగర్ వద్ద గల రోషనీ కేఫ్ అండ్ బిర్యానీ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను గురువారం ఎమ్మెల్యే మాధవి రెడ్డి లాంఛ నంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కడపలో ఇలాంటి ఫ్యామిలీ రెస్టారెంట్లును ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు ఆధునిక సదుపాయాలతో కూడిన రెస్టారెంట్ విశాల ప్రాంగణం కలిగి ఉందని నిర్వా హకులను ఎమ్మెల్యే మాధవి అభినందించారు అనంతరం ప్రొప్రైటర్లు అన్వర్, రియాజ్ మాట్లాడుతూ ఇలాంటి రెస్టారెంట్లు పెద్ద పెద్ద నగ రాల్లో ఉండేవని అనుభవం గల సిబ్బందిని నియమించామని చెప్పారు ప్రతి ఒక్కరూ తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయ కు లు, కార్యకర్తలు, మిత్రులు సిబ్బంది పాల్గొన్నారు

## త్వరలో అర్‌యూబీ పూర్తికి కృషి



రాజంపేట మేజర్ న్యూస్ ఆరు నెలల్లో రైల్వే అండర్ బ్రిడ్జిని పూర్తి చేసేం దుకు కృషి చేస్తామని అర్‌యూబీ సాధన ఉద్యమ నేతలు నాగోతు రమేష్ నాయుడు, చిట్వేలి రవికుమార్ తెలిపారు. ఐదేళ్ళుగా అసంపూర్తిగా ఉన్న అర్‌అండ్‌బీ బ్రిడ్జినీ రమేష్ నాయుడు, రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కు సంబంధించిన పనులు ఐదేళ్ల కిందటే పూర్తి అయ్యాయి అని, ఐతే గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల అర్‌యూ అసంపూర్తిగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌యు బీ పూర్తి అయితే ప్రధానంగా ప్రభుత్వ హై స్కూల్, జూనియర్, డిగ్రీ, కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యా ర్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందనీ తెలిపారు. ముప్పై గ్రామాల ప్రజలు అర్‌యూబీ ద్వారా రాకపోకలు సాగిస్తారని, ఇందు వల్ల అర్‌యూబీ కింద ఉండే చిరు వ్యాపారాలు పెరిగి వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు. అందువల్ల అర్‌యూబీనీ వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్‌యూబీ సాధన ఉద్యమ నేతలు, రైల్వేస్టేషన్ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ వర్షా కాలం ముగిసే వరకు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచులు ఎంపీటీసీలు కార్య దర్శులతో కలిసి వారానికి ఒక రోజు గ్రామాల్లో పర్యటిం చాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. పీలేరు మండల సర్వసభ సమావేశం గురువారం మండల కార్యాలయంలో ఉపేంద్ర అధ్యక్షతన జరిగింది. పంచా యతీలలో నిధులు లేకపోయిననూ సర్పంచులు ఎంపీటీసీలు తమ సొంత డబ్బులతో సున్నపుడి బ్లీచింగ్ పౌడర్ కొని ఓవర్ ట్యాంకులను శుభ్రపరచాలని ఆర్వో ప్లాంట్లను కూడా శుభ్రపరచాలని గ్రామంలో వ్యక్తులు శుభ్రంగా ఉంటే ఆ గ్రామం శుభ్రంగా ఉంటుందని ఇండ్ల మధ్యలో పశువుల పేడ దిబ్బలు వేయరాదని గొర్రెలు మేకల మందలు తమ ఇండ్ల పక్కన పెట్టరాదని అలా పెడితే దోమలు విపరీతంగా పెరిగి అంటు వ్యాధులు వ్యాప్తిస్తాయని ఎంపీపీ సతీష్ రెడ్డి తెలిపారు. పీలేరు నుండి తలపల గుండా మేళ్లచెరువుకు రెండు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు నడిపారని రెండు నెలలుగా ఆ బస్సును కూడా నిలిపి వేశారని ఫలితంగా ఆటో యజమానులు ఇష్టానుసారంగా చార్జీలు వసూలు చేస్తున్నారని ఎంపీటీసీ కిరణ్ నాయుడు తెలిపారు. కాలనీలలో పూర్తికాని ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొనుటకు ప్రభు త్వం నూరు రోజులు వరకు అనుమతిచ్చిందని ఈలోపు నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు చెల్లిస్తామని ఎంపీడీవో ఉపేందర్ తెలిపారు. ఈ మండలంలో 1 7 4 8 క్వింటాళ్ల నారాయణి వేరుశనగ కాయలను రైతు భరోసా కేంద్రాల ద్వారా పం పిణీ చేశామని వర్షాలు సకాలంలో పడటంతో రైతులు గింజలు వేసుకున్నారని వ్యవసాయ అధికారిని రమాదేవి తెలిపారు. అటవీ సంపదను రక్షించుటకు ప్రత్యేకించి ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టుటకు తమ సిబ్బందితో రాత్రింబగలు తిరుగుతున్నామని గ్రామస్తులకు సమాచారం తెలిస్తే తమ కార్యాలయానికి తెలిపాలని అటవీశాఖ అధికారిని సబిహా తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీ పీలు ఎన్వి చలపతి, సరిత, ఎస్ఎండి షఫీ, ఎంపీటీసీలు నరసిం హారెడ్డి షేక్ దిల్షాద్ బేగం అధికారులు లోకేశ్వర్‌రెడ్డి బి. పద్మావతి ఎతిరాజులు మహేష్ బాబు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## లింగాలలో ఘనంగా మస్తాన్ స్వామివారి ఊరేగింపు



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని స్థానిక లింగాల గ్రామంలో ప్రతి సంవత్సరం ఆయన ఆనవాయితీ పకారము పీర్ల పండగ బుధవారం పాత మస్తాన్ స్వామి, కొత్త మస్తాన్ స్వామి , మౌలాలి స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ యొక్క ఊరేగింపుకు పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొని స్వామి వారికి భక్తి శ్రద్ధలతో పానకాలు చక్కెరతో స్వామివారికి చదింపులు చదివించుకొని వారి మొక్కలను తీర్చు కున్నారు. అనంతరం ఈ యొక్క ఊరేగింపు మహోత్సవంలో గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## జిఆర్‌ఎంఆర్ కార్యాలయం ప్రారంభం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వికలాంగుల హక్కుల కోసం పోరా డిన గొప్ప వ్యక్తి గురిజాల రామ మోహన్ రెడ్డి అని ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్) వ్యవ స్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. స్థానిక మైదుకూరు రోడ్డు లోని మండి మార్కెట్ సమీపంలో గురుజాల రామమోహన్ రెడ్డి కార్యా లయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినం రోజున ప్రొద్దు టూరులో వికలాంగుల హక్కుల పోరాట నాయకుడు, ప్రస్తుతం జాతీయ స్థాయిలో పోరాడుతున్న రామ్మోహన్‌రెడ్డి కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఈ సంద ర్భంగా రామ్మోహన్ రెడ్డిని జాతీయ కోర్‌కమిటీ సభ్యునిగా నియ మించారు. తాను చేసిన ప్రతి ఉద్యమంలో తనకు ఆర్థిక తోడ్పాటు, సహకారం అందించే రామ్మోహన్ రెడ్డి మరింత వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శివ, గద్దం నరసింహులు, యాడికి రమేష్ మాదిగ, ఆర్.బాలయ్య మాదిగ, చింతకుంట ఓబయ్య మాదిగ, మండల అధ్య క్షుడు నాగరాజు, ఓబులేసు, ఆర్.గంగయ్య, వెంకటేశు, పాల్గొనగా, విహెచ్పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న ఓబయ్య యాదవ్, చైర్మన్ ఎల్ గోపాల్ రావు, వైస్ చైర్మన్ అందే రాంబాబు, కడప జిల్లా అధ్యక్షుడు మాతయ్య, రాష్ట్ర నాయకులు సుబ్బారావు, అఫ్జల్, చలపతిరావు, కాజా మొహిద్దిన్, దానమ్మ, సావిత్రి అబ్దుల్, గంగాధర్, యథార్థుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల సమావేశం

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండలం ఎంపీడీవో కార్యా లయంలో నేడు బుధవారం మండల సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు శుక్రవారం 11 గంటలకు మండల సమావేశం ఉంటుందని సమావేశానికి రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వ్యవసాయ ఇరిగేషన్ హౌసింగ్ అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

## తాళ్లపాక బ్రహ్మోత్సవాలలో చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చిన సిద్దేశ్వరుడు



రాజంపేట, మేజర్ న్యూస్ తాళ్లపాక లో జరుగుతున్న వార్షిక బ్రహ్మో త్సవా లలో భాగంగా రెండవ రోజైన గురు వారం ఉదయం సిద్దేశ్వర స్వామికి, చెన్నకేశవ స్వామి వారికి పల్లకి సేవ జరి గింది. సాయంత్రం సిద్దేశ్వర స్వామి చంద్రప్రభ వాహనంపైన, చెన్నకేశవ స్వామి హంస వాహనం పైన తాళ్లపాక మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. రాయచోటికి చెం దినరాజు, వెంకటేశ్వర్ల బృందాలు మాధ వరం పోడుకు చెందిన విజయ బృందం కోలాట ప్రదర్శనలతో అలరిం చారు.ఈ కార్యక్రమంలో తాళ్లపాక సమూహ దేవాలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ, గురు స్వామి యాదవ్, వినోద్ కుమార్, టీటీడీ విజిలెన్స్ నిఘా విభాగ ఇంచార్జ్ గంగులయ్య, సర్పంచ్ శ్యామనబోయిన గౌరీ శంకర్, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ఆర్ స్వామి నాయక్, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు.

## కుష్ఠువ్యాధిగ్రస్థులను గుర్తించే కార్యక్రమం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో గురువారం బాపూజీనగర్, పవర్‌హౌస్ రోడ్, కుష్ఠువ్యాధిగ్రస్థులని గుర్తించే కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యు కేటర్ వెంకటేశ్వర్లు ఇంటింటి సర్వేలో పాల్గొని పరిశీలించారు. వైద్యాధికారి మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చ లు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బోడిపెలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం మరియు మూతపడక పోవడం, అర చేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం, చల్లని లేదా వేడి వస్తు వులు జరిపోవడం, కాళ్లకు చెప్పులు జరిపోవడం, చేతివేళ్ళు, కాలివేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు వున్నవారిని గుర్తించి వారిని ఆసుపత్రికి పంపించి డాక్టర్ చే నిర్ధారించి వారికి 6 నెలలు పాటు ఎండిటి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏయన్‌ఎం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోమన్నూతల ఆర్టీసీ బస్సులో ప్రయాణికులకు ఇక్కట్లు




లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని కోమ నూతల టు పులి వెందుల ఆర్టీసీ బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు ప్రయాణ ికులు స్టూడెంట్స్ తెలిపారు. అదే లైన్‌లో ఉదయం 9 గంటలకు వచ్చే బస్సు కూడా తొలగించినట్టు ప్రయాణికులు అన్నారు. లింగాల మీదుగా లోపట్నూ తల కోమన్నూతల ఉదయం 9 గంటలకు వస్తున్న బస్సు కూడా తొలగిం చినట్లు ప్రయాణికులు తెలిపారు. ఉదయం, సాయంత్రం,వచ్చే బస్సు 35 సీట్ల పరిమితం గల బస్సు దాదాపు 85 టిక్కెట్లు అలాగే 65 స్టూడెంట్ పాసులు ఉన్నట్లు కండక్టర్లు తెలిపారు. బస్సులో సీట్లు పరిమితం కంటే బస్సు మధ్యలో గ్యాప్ లో నిలబడుకున్న ప్రయాణికులు, మరియు బస్సు పైన టాప్ పైన కూర్చున్న ప్రయాణికులు బస్సు ప్రయాణి స్తుండగా ఏదైనా సడన్ గా బ్రేక్ వేస్తే బస్సులో ప్రయాణికులు ఒకరి మీద ఒకరు పడి తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు ప్రయా ణికులు తెలిపారు. టాప్ పైన కూర్చున్న ప్రయాణికులు కింద పడే అవకాశం కూడా ఉందని స్టూడెంట్ తల్లిదండ్రులువాపోతున్నారు. అధికారులు మాత్రం స్పందించట్లేదని అన్నారు. ఇప్పుడైనా అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం వేళలో స్టూడెంట్‌కు సపరేట్ బస్సు సౌకర్యం కల్పించాలనిఏదైనా పొరపాటు జరగకముందే అధికారులు స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

## శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని శాసనసభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి పేర్కొన్నారు. గురు వారం మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో ఎంపిపి శేఖర్ యాదవ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో ప్రత్యేకంగా పారిశుధ్యం, సాగునీ అన్నారు. పర్యాకాలం ప్రారంభమై నందున సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంటురోగాలు ప్రబలకుండా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రధానంగా గోపవరం, నంగనూరుపల్లె గ్రామారీల నందు నీటి పైపులు, కొత్తబోర్లు, రోడ్లు, కాలువల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బడ్వీటీసీ జేషాది శారద, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి లోకేష్‌కు వినతి



సిద్ధవటం మేజర్ న్యూస్ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో గత 12 ఏళ్లుగా పనిచేస్తున్న ఆర్ట్ క్రాఫ్ట్ ఫిజికల్ హెల్త్ పార్ట్ టైం ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం (రిజిస్టర్ 138/2017) రాష్ట్ర నాయకులు హాజీ మలగ్, డేవిడ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను, ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ ను కోరారు. అమరావతి లోనే రాష్ట్ర సచివాలయంలో బుధవారం రాష్ట్ర నాయకులు వారిద్దరినీ వేర్వేరు గా కలసి వినతి పత్రం అందజేశారు. పార్ట్ టైం ఉపాధ్యాయులకు విధులు, ఫేషియల్ అటెండెన్స్ పైన స్పష్టత ఇవ్వాలన్నారు. హెచ్ఆర్ పాలసీ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు . తమ వేతనాలను రూ.26 వేలకు పెంచి జీతాలు ప్రతి నెల ఒకటో తేదీన చెల్లించాలని వారు కోరారు

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాండి

## జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జ్ భార్గవి

జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: బైక్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భార్గవి తెలియ జేశారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ జమ్మల మడుగు గాంధీ బొమ్మ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు రూరల్ సీఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ టు వీలర్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముంద స్తు గా హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో జమ్మల మడుగు ఎంప్లాయిమెంట్ సీఐ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, జమ్మలమడుగు సీనియర్ న్యాయ వాదులు మురళి ఇతర న్యాయ వాదులు పాల్గొన్నారు. విద్యార్థి విభాగం నుండి ఎస్వీ డిగ్రీ కాలేజీ విద్యార్థులు, షిరిడి సాయి కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్ సోర్సిం గ్ ఉద్యోగుల సమస్యలు పరిష్క రించి వారికి ఉద్యోగ భద్రత కల్పిం చాలని ఏపిపిటిడి ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.గురువారం రాయచోటిలో ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి కోరుతూ రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాంజ నేయులు, సాంబశివ మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కాంట్రాక్టు పద్ధతిలో కాకుం డా ఏపిఎస్ ఆర్టీసీ ద్వారానే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించా లని కోరారు. థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ లో చేర్చాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాం డ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ఆర్టీసీ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమిం చాలని కోరారు. ప్రభుత్వ పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిపిటిడి ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజపతి, అన్నమయ్య జిల్లా కార్యదర్శి గౌరీ శంకర్, ఉపాధ్యక్షుడు సోము శేఖర్,కార్యదర్శి శ్రీనివాసులు,ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సలీం బాషాలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవ స్థానంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిం చినట్లు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తెలిపారు. తొలి ఏకాదశి సంద ర్భంగా బుధవారం రాత్రి ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాం తి నేతృత్వంలో తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ తొలి ఏకాదశి అంటే మహావిష్ణువు ప్రీతికరమైన రోజని, చాతు ర్మాసా ఆరంభమన్నారు. శ్రీమహావిష్ణువు క్షీరసాగరలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు.. అందుకే దీన్ని శయన ఏకాదశి అని కూడా అంటా రన్నారు. విష్ణు సహస్రనామ పారాయణంతో పాటు అర్చన, అభిషేకం, కుంకు మార్చన తదితర విశేష పూజలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సురేంద్ర, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా నిలుస్తాం



పులివెందుల మేజర్ న్యూస్ పులి వెందుల పరిధిలోని స్థానిక రాజీవ్ నగర్ కాలనీ నందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వైఎస్ఆర్సీపీ కార్యకర్త చిన్న గృహం పూర్తిగా దగ్ధం కావడం తో మునిసిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, పట్టణ కన్వీ నర్ హాల్ గంగాధర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చిన్నప్ప, జేసియస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ సంఘటన స్థలానికి వెళ్లి పూర్తిగా దగ్ధం అయిన గృహాన్ని పరిశీలిస్తూ బాధితు లు కుటుంబానికి అండగా నిలుస్తాం ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని బాధితు నికి భరోసా కల్పించారు. దాదాపు 2 లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది అని ప్రభుత్వం ఆదుకోవాలని, బాదితుడికి అండగా ఉంటాం అని తెలియచేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కుళ్ళయప్ప కార్యకర్తలు పాల్గొన్నారు

# గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలను అంతర్జాలంలో నమోదు చేయాలి



బద్వేలు మేజర్ న్యూస్ : బద్వేల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టి గారి పల్లె పరిధిలోని అనంత రాజుపురం నందు గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమా వేశము జరగడమైనది, ఈ సమా వేశంలో జిల్లా గణాంకాలు అధి కారి మాట్లాడుతూ స్త్రీలకు,బాలింతలకు చిన్న పిల్లలకు రక్తహీనత లేకుండా పరీక్షలు చేసి గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం నుంచి రావలసినటువంటి ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం ఆరోగ్య ఆశ్ర గవర్నమెంట్ హాస్పి టల్ కాన్పులను గురించి ప్రజలకు అవగా హన కల్పించవలసినదిగా కోరుచున్నాము, స్కూల్లో నందు యుక్త వయస్సు ఉన్నటువంటి వారికి, శిశు సంక్షేమ డిపార్ట్మెంటు వారి రికార్డ్స్ ఏఎన్ఎంస్ రికార్డులు కన్వెన్షన్‌ను చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్, జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి, డిపియం నారాయణ, ఎంఐఎస్ రాజశేఖర్ పబ్లిక్ హెల్త్ నర్స్, హెల్త్ ఎడ్యుకేటెడ్ బివెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతివెంకటమ్మ ఏఎన్ఎంసు ఆశా కార్యకర్తలు పాల్గొ

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ




తొండూరు మేజర్ న్యూస్ మద్యం సేవించి వాహనాలు నడి పితే ట్రాఫిక్ నియమాల పాటించ కుండా ప్రమాదాల కు కారణమైతే కఠిన చర్యలు ఉంటా యని ఎస్సై లక్ష్మీనారాయణ హెచ్చరిం చారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. రిజిస్ట్రే షన్ నెంబర్ లేకుండా వాహనం నడిపిన నెంబర్ ప్లేట్ తొలగించిన ఇకపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడతా యన్నారు. వాహనాల నడిపే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు పాటించాలని హెల్మెట్ తప్పక సరిగా ధరించా లన్నారు. వాహన తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇటీవల నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉప యోగించి చైన్ స్నాచింగ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా తనిఖీలను నిరంతరం నిర్వహిస్తామన్నారు. గ్రామాలలో ఘర్షణకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం

## సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలము ప్రాథమిక ఆరోగ్య కేంద్రము టేకూరుపేట పరిధిలోని బాలుర వసతి గృహాలు మరియూ రెసిడెన్సియల్ పాఠశాలలయందు దోమల నివారణకు ముందు జాగ్రత్త చర్య గా ఏసిఎం మందును పోరుమామిళ్ల సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి పిచికారీ చేయించడం జరిగింది. అనంతరం స్కూల్ విద్యార్థులకు సీస నల్ వ్యాధులపై డైయేరియా, దోమల ద్వారా వచ్చు జ్వరాలు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపుజ్వరము, మొదలగు వాటిగుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కుష్టువ్యాధి నివారణ గురించి, వ్యాధిని యే విధంగా నిర్ధారణ చేయాలి అనే విషయాలు, ముఖ్యంగా ఎవరికైన చర్మంపై స్పర్శలేని రాగి రం గు కలిగిన మచ్చలు ఉంటే వెంటనే డాక్టర్ల వద్ద చూపించుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి రెసిడెన్సియల్ స్కూల్ హెడ్ మాస్టర్ చెన్న కృష్ణయ్య,స్కూల్ ఉపాధ్యాయులు, రంగసముద్రము1, ఏఎన్ఎం నిర్మల, ఎం ఎల్ హెచ్ పి ఐశ్వర్య, హెల్త్ అసిస్టెంట్, సాధు సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలుడు, శ్రీనివాసులు, భార్గవి, వైద్య సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి

**మొదటి నెల జీతంలో వివాహ కానుకగా ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, మేజర్‌న్యూస్: పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి ఎస్ ఎన్ కాలనీలోని తమ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన మొదటి నెల జీతం నుండి కొంత మొత్తం తీసి ముస్లిం మైనారిటీ కుటుంబంలో జరుగుతున్న వివాహ ఖర్చులకు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత మొత్తం పేదలకు సాయం చేసి ఆదుకోవాలన్నారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి తమ కార్యాలయంలో జిల్లా నలు మూలల నుంచి వస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారి నుండి వినతి పత్రాలు స్వీకరించారు.

# కలెక్టర్ శివశంకర్‌ను కలిసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు గురువారం కొత్త కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆశా వర్కర్ ద్వారా ఇంటింటికి వెళ్లి కుష్టి వ్యాధి సర్వే



లింగాల మేజర్ న్యూస్ : స్థానిక లింగాల మండలంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం లో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే లెప్రసీ డిటెక్షన్ క్యాంపైన్ (లసీడీసీ) అను కార్యక్రమం లింగాల పీహెచ్ పరిధిలోని అన్ని గ్రామాల్లో 18 నుండి ఆగస్టు 02వ తేదీ వరకు 16 రోజుల పాటు నిర్వహిం చడం జరుగుతుంది. వైద్య అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఆశ కార్యకర్త గ్రామంలో తనకు కేటాయించిన గృహాలను సందర్శించి ఉండాలి ప్రతి కుటుంబ సభ్యులకు కుష్టు వ్యాధి లక్షణాలు అంటే చర్మం మీద స్పర్శ లేని మచ్చలు , కనురెప్పలు మూత పడక పోవడం , కాళ్లు-చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి వుండడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేక పోవడం , చేతుల నుండి వస్తువులు తెలియకుండానే జారి పోవడం , తెలియకుండానే చేతులు-కాళ్ళలో బొబ్బలు రావడం , చేతి వేళ్లు-కాలి వేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి వాటిని పరీక్ష చేసి అనుమానించిన వ్యాధి లక్షణాలు కలిగిన వారిని పీహెచ్ లింగాల కు నిర్ధారణ కొరకు పంపి , వ్యాధి నిర్ధారణ అయితే వారికి నయ మగుటకు మందులు సరఫరా చేయడం జరుగుతుంది. అని వైద్యాధికారులు అన్నారు. దిగువ లింగాల లో జరుగు తున్న ఈ కార్యక్రమాన్ని పీహెచ్ డాక్టర్ కళ్యాణ్ దినకర్, తనిఖీ చేశారు. వీరి వెంట డి పి మ్ ఓ రమణారెడ్డి, పీహెచ్ సూపర్ వైజర్లు హాస్య బేగం, కుసుమ కుమారి,పాల్గొన్నారు.

# బొమ్మవరం గ్రామంలో ఘనంగా మొహర్రం పండగ వేడుకలు

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వివిధ వేషధారణలు**



ఓబుళవారిపల్లి మేజర్‌న్యూస్ : ఓబులవారిపల్లి మండలంలోని బొమ్మవరం గ్రామంలో ఘనంగా మొహర్రం పండగ నిర్వహించడం జరిగింది అన్ని కులాలు మాతాలకు సంబందించిన ప్రజలు ఉండటం వల్ల హిందూముస్లింలు ఐకమత్యం గా పండగలు జరుపుకుంటారని గ్రామ పెద్దలు తెలిపారు ముస్లింలు జరుపుకొనే మొహర్రం పండుగ లో హిందువులు విలక్షణమైన వేషాలు వేసుకొని ప్రజల్ని మైమరపిస్తారు వేశాలు లో భాగంగాదొంగ పోటుల వేషాలు వేసుకొని నోట్లో దవడ లకి ఇరువైపులా కోడి కత్తులు గుచ్చుకొని చిందులు వేస్తూ ప్రజలను అలరిస్తారు శకునాల చంగల్ రాజు గడ్డం వెంకట్రాజు గడ్డం హరిబాబు పాళగిరి చంటి వేషాలు వేశారు వేసిన వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లవిడి గంగరాజు టీడీపీ నాయకులు గడ్డం చంగల్ రాజు ఉమ్మలరాజు పిచ్చిరాజు ఉమ్మలరాజు సుబ్బరాజు బీజేపీ నియోజకవర్గ సభ్యులు గడ్డం చంగల్ రాజు మాజీ ఎంపీటీసీ చేజర్ల శంకర్ రాజు మాజీ సర్పంచ్ నరసింహ రాజు కాల్వ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంలో అధికారులు పరిశీలన



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆదర్శ గ్రామం గోటూరు నందు గురువారం అధికారులు పరిశీలించారూ, గ్రామంలో జరుగుతున్న ఓడిఎఫ్ ఎంక్వయిరీలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్త సేకరణ జరుగుతున్నదా లేదా అని ప్రశ్నించారు, గ్రీన్ అంబాసిడర్లు ప్రతిరోజు తడి పొడి చెత్తను సేకరిస్తున్నారని పరిశీలించారు, అలాగే ఐ హెచ్ హెచ్ ఎల్ లో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి గురించి పరిశీలించారు, బహిరంగ మూత్రమలం విసర్జన రహిత గ్రామంగా గోటురు గ్రామాన్ని ప్రకటించడం జరుగుతున్నది అన్నారు, కావున ప్రజలు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కమలాపురం ఎంపీడీవో జ్యోతి, ఈవోపీఆర్డి శారదా రెడ్డి, వల్లూరు మండలం నుంచి ఎంపీడీవో విజయభాస్కర్, ఈవో పీఆర్డి ప్రసాద్, గోటూరు పంచాయతీ సెక్రెటరీ కరిముల్లా, సోషల్ వెల్ఫేర్ శ్రీనివాసులు రెడ్డి, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి చేసిన శాకంబరి అలంకరణ భక్తులకు ఆకట్టుకుంది. గురువారం ఆలయంలో బి.కొత్తకోట వాసవి క్లబ్, వనితక్లబ్, ఆధ్వర్యంలో మేడ రాఘవేంద్ర మిత్ర బృందం సహకారంతో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో విశేష అలంకరణ చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



# పుల్లంపేట టిడిపిలో లొల్లి

**మొదటిపేజీ తరువాయి**



అసలు ఎలక్షన్ లో ఓటర్లకు డబ్బులు పంచకుండా సొంతానికి ఖర్చుపెట్టుకున్నారంటే కాదు అవన్నీ అబద్ధాలు అని చెబితే ఎలక్షన్ లో డబ్బు పంచారని ఒప్పుకున్నట్లే. మరి పార్టీలో ఉన్న కొన్ని ఇబ్బందులను సరి చేసుకోకుండా పార్టీ నే ఇబ్బందులు పాలు చేసేలా నాయకుల మధ్య జరుగుతున్న ఇలాంటి సమస్యలను అంతర్గతంగా మాట్లాడి సర్దుబాటు చేయకపోతే ఇబ్బందులు తప్పేలేలా లేవు. మరి ఫిర్యాదు పై పోలీసులు ఎలాంటి ముందడుగు వేస్తారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ లాంటివి

**మొదటిపేజీ తరువాయి**

రాయచోటి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని జామియా మసీద్ వద్ద మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ముస్లిం మైనార్టీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడాతు రాయచోటి మత సామరస్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో రాయచోటి నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ఎలక్షన్ ప్రచారంలో తాను ఇచ్చిన మాట ప్రకారం కొత్తపల్లిలో ముస్లిం మహిళల కోసం అత్యాధునిక వసతులతో మెటర్నటీ హాస్పిటల్, ముస్లిం మహిళా విద్యార్థి నీళ్ల కోసం మహిళా ప్రభుత్వ జూనియర్ కాలేజీని నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు, అలాగే కొత్తపల్లెలో బిడీ కార్మికులు కోసం ఏర్పాటు చేసిన %జుూ×% హాస్పిటల్ ను గత ప్రభుత్వం శ్రీకాంత్ రెడ్డి అవసరంలేని చోటికి మార్చారు అని మంత్రి మండిపల్లికి ఫిర్యాదు చేయగా.. ఆయన స్పందిస్తూ హాస్పిటల్ ను కూడా కొత్తపల్లికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.. కొత్తపల్లిలో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అంతేకాకుండా రాయచోటి నియోజకవర్గ ప్రజలు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాహుల్ రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల కాదర భాష, జామియా మసీద్ కమిటీ అధ్యక్షులు పజిలీ ఇలాహి, ప్రభుత్వ సర్కాజీ షర్ఫుద్దీన్, మత గురువు గౌస్ మొయిద్దిన్, జామియా మసీదు కమిటీ సభ్యులు, రాహుల్ అమిధ్, జమితుల్మాయి హింద్ అధ్యక్షులు ఇందాద్, మియా జాన్, మూసా, హసన్ భాష, వతన్ నిషార్, ఖాదర్ హుస్సేన్, గయాజు భాష, జావీద్, యూసుఫ్, అబ్దుల్ ఖాదీర్, షగిర్ పెద్దు ఎత్తున పాల్గొన్నారు..

# విషం తాగి వ్యక్తి ఆత్మహత్య



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి విషం తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు 2టౌన్ సీఐ యువరాజ్ తెలిపారు. సీఐ కథనం మేరకు.. మదనపల్లె ఆర్టీసీ బస్టాండుకు సమీపంలో గురువారం సాయంత్రం సుమారు 40 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి విషం తాగి ఆత్మహత్య చేసుకోవడం గుర్తించిన స్థానికులు సమాచారం అందించారన్నారు. వెంటనే వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందని తెలిపారు. మృతుని చేతిపై వెంకీ పేరుతో పచ్చబొట్టువేయించుకున్నారన్నారు. చనిపోయిన వ్యక్తి 40ఏళ్లు వయస్సు కలిగి, చేతికి ఆసుపత్రిలో సెలైన్ బాటిల్ ఎక్కించు కున్నట్లు క్యాన్ల ఉందన్నారు. సమాచారం తెలిసిన వాళ్లు వెంటనే మదనపల్లి రెండవ పట్టణ సీఐ ఈఎస్ఐలను ఆశ్రయించాలని తెలిపారు

# జిల్లా అభివృద్ధి మంత్రి రాంప్రసాద్ రెడ్డికే సాధ్యం

### టీడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ కితాబు



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఏపీ రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్న మయ్య జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారని మదన పల్లి మున్సిపల్ టిడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ కితాబునిచ్చారు.బుధవారం మదనపల్లి పర్యటనకి విచ్చేసిన మంత్రి ని కౌన్సిలర్ తులసి,ఆమె భర్త టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లా డుతూ మండిపల్లి కుటుంబానికి రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. కుటుంబం నుండి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మె ల్యేగా విజయం సాధించి,చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు దక్కించు కోవడం హర్షించదగ్గ విషయమన్నారు.పాలన పట్ల మంచి అవగాహన ఉన్న రాం ప్రసాద్ రెడ్డి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపి స్తారని వారు వెల్లడించారు. మంత్రి సహకారంతో మదనపల్లి నియోజక వర్గా న్ని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తారని వారు స్పష్టం చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే జహా అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకులని కొనియాడారు.

# పండుగలా జనసేన క్రియాశీలక సభ్యత్వం

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ అధ్యక్షులు పవన్కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం అత్యద్భుతంగా పండుగ వాతావరణంలో రైల్వే కోడూరు నియోజక వర్గ సభత్వం ఎమ్మెల్యే అరవశ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభమైనది ముందుగా గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం జిల్లా స్థాయిలో ఆక్సిడెంట్కు గురి అయిన ముగ్గురు లబ్ధి దారులకు 30000 రూపాయల చొప్పున చెక్కులు పంపిణి చేసారు. తరువాత రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర చేతుల మీదుగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి మొదటి సభ్యత్వాన్ని జనసైనికుల కరతాళ ధ్వనుల మధ్య మొదటి సభ్య త్వా న్ని స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవ కాశాన్ని కలిపించిన పవన్ కళ్యాణ్కి ఎప్ప టికి రుణపడి ఉంటానని, నిజా యితీతో కూడిన రాజకీయ పార్టీ జనసేనపార్టీ అని ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని పిలుపు నిచ్చారు.. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు రైల్వేకోడూరు లో ఇప్పటివరకు వచ్చాయని, ఈ సారికుడా రికార్డు స్థాయిలో చేసేటట్లు అందరూ కృషి చేయాలని పిలునిచ్చారు కార్యక్రమంలో జోగినేని మణి, పగడాల చంద్రశేఖర్,పగడాల వెంకటేష్, సర్పంచ్ సంయుక్త, సింగిరి శివమ్మ,వరికూటి నాగరాజ,మాదాసు నరసింహ, గోబ్బురిహరి, పసుపులేటి వెంకట రమణ, దినకర్ బాబు, మన్మధ, శంకరయ్య, సురేష్, రాగిపాటి విజయ్, కొండేటి రమణ, బీదం నవీన్, కొక్కంటి మహేష్, కటికం నాగేంద్ర, మావిళ్ల సురేంద్ర, ధనుంజయ, మధు,మల్లి కొమ్మ మనో హర్, వెంకటేష్, ఎన్నారై శివశంకర్ 5మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

పులివెందుల మేజర్ న్యూస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో మలేరియా, డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా.ప్రిన్సిపల్ డాక్టర్ .బి .శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యం మరియు పరిశుభ్రత చాలా అవసరం, ఇవి అంటువ్యాధుల వ్యాప్తిని నివారిస్తాయని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్.స్నేహ ప్రత్యూష మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే వ్యాధి సోకకుండా జాగ్రత్త వహిం చడం మేలు. ఇవి ఎక్కువగా దోమకాటు ద్వారా వ్యాపిస్తాయి కనుక దోమ తెరలు వాడాలి, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎల్ .సుధీర మాట్లాడుతూ ఆరోగ్యమే సంపద అని తెలియ చేశారు. డాక్టర్ .సి .బాలనారాయణ ఆరోగ్యమే మహాభాగ్యం అని వివరిం చారు. డా.యస్. సుగుణ, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ పి.ఒ డాక్టర్ .యు. శ్రీనిత మాట్లాడుతూ సురక్షితమైన పోషకాహారం మంచినీరు ఆరోగ్యానికి చాలా అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె విజయలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ టు పి.ఓ ఎన్ .శ్రీనివాసులు రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ ఎస్. రజియా బేగం, ఆశా వర్కర్ పి. భాగ్యలక్ష్మి సచివాలయం శానిటైజర్ సెక్రెటరీ శశి కపూర్ అధ్యాపక ,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిచే సబ్సిడీతో నిత్యావసరాలు పంపిణీ

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి , జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి గురువారం నాడు ప్రజలందరికీ సబ్సిడీ లో నిత్యవసర సరుకులను పంపిణీ చేసే కార్యక్రమం బి మార్ట్, ఈ మార్ట్, కెమార్ట్ ప్రారంభించారు. కార్యక్రమం లో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి చేయటం కంటే అప్పులు ఎక్కువగా చేసిందని రోడ్డు నిర్మా ణాలు, సాంకేతిక అభివృద్ధి జరగలేదని తెలిపారు. ప్రస్తుతం ఏర్పడ్డ తెలుగు దేశం, బిజెపి, జనసేన ఎన్డీఏ పార్టీలు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేయటానికి జూలై 24న ప్రవేశ పెట్టబోతున్న బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధికి కావలసిన ముఖ్య ప్రాజెక్టులు ,బడ్జెట్లో కేటా యిస్తారని తెలిపారు. చంద్రబాబునాయుడు ఎలక్షన్స్ ముందుగా చెప్పినఅన్ని హామీలు అమలు చేయడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. జమ్మల మడు గు ఎమ్మెల్యేగా తాను జమ్మలమడుగు పట్టణ గ్రామీణ అభివృద్ధికి అనేక సాగు నీటి ప్రాజెక్టుల సమస్యలకు గండికోట ముంపు ప్రాంత వాసుల యొక్క పునరా వాస ప్యాకేజీలను, విద్యుత్, మున్సిపల్, త్రాగునీరు సమస్యలను పరిష్క రించ దానికి జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టుల ఏర్పా టు కృషి చేస్తున్నానన్నారు, పర్మిషన్ లేకుండా ఇతర వన చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే కఠిన శిక్షలు తప్పవని తెలిపారు.కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చి నప్పటినుంచి



ప్రజల సమస్యలను తీర్చడానికి కట్టుబడి ఉందని చంద్రబాబు నాయుడు మేని ఫెస్టో తెలిపిన విధంగా ఆరు గారంటీలను అమలుపరచడానికి తెలుగు దేశం ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల యొక్క నిత్యా వసర వస్తువులు దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వంలో పెరిగినటువంటి నిత్య వసర వస్తువులను తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే ప్రజలకు అందుబాటులో ఉంచేలా ధరలను తీసుకొస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చడానికి తాను జమ్మల మడుగు నియోజకవర్గంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు నిత్య వసర వస్తువులను తక్కువ ధరలు అందించడానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# భూ దందాలు సహజ వనరుల దోపిడీకి పాల్పడ్డ వారిపై ఉక్కుపాదం

### పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరుమండలం ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అక్రమాలు దోపిడీలపై ప్రజ లకు వాస్తవాలు తెలియ జేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం శ్వేత పత్రాలను విడుదల చేయడం జరిగిం దని, వైసిపి పాలకులు ఏ విధంగా అక్రమాలు దంధా లు చేశారో ఎంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేత పత్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బయట పెడు తున్నా మని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. జరిగిన ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో దాదాపు 1,75 లక్షల ఎకరాల భూఆక్రమణలు జరిగాయని, వాటి విలువ సుమారు రూ,35,576కోట్ల పైనే ఉంటుందని,ఇండ్ల పట్టా ల పేరుతో పదివేల ఎకరాలు, ఇసుక దందాలో రూ,9,750 కోట్ల, రూపా యలు దోచుకున్నారని విమర్శించారు. చిత్తూరు జిల్లాలోని782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో,100 కోట్లకు పైగా ఆస్తి కాజేసేందుకు యత్నించా రన్నార వీటి పై విచారణ చేపట్టినట్లు తెలిపారు. 13,800 ఎకరాల అవ భూములను వైసీపీ నేతలకు చేశారని, తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నా రని, అధికారులను బెదిరించి భూములు పట్టాలు తెచ్చుకొనేవారని, భవ నాలు కట్టుకున్నారని అన్నారు. ఋషికొండలో 500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృథా చేశారని, భూ హక్కు పత్రం పేరుతో ప్రచారానికి13 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, భూముల రీసర్వే పేరుతో పాస్ బుక్ లపై జగన్ చిత్రం ముద్రించు కున్నారని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా వైసిపి జిల్లా కార్యాల యాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చు కున్నారని మొత్తం 300 కోట్ల విలువైన భూమిని కేటాయించి అక్రమంగా దోచు కున్నారని అన్నారు. కొండలను సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం అనకొండలా మింగేసి గుండులు కొట్టేసారని ఇష్టానుసారంగా నిబం ధనలకు విరుద్ధంగా, వైసిపి ఎమ్మెల్యేలే అక్రమంగా భూగర్భ వనరులను, తొవ్వేశారని, వైసీపీ నేతలు ఇసుకా సురుల అవతారమెత్తి మింగేసారని, వేలాది టిప్పర్ల ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా అప్పటి ఉన్నతాధి కారులు పట్టించుకోలేదని అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్పకూల్చిందని భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమం బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలే దని అన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేసారని జెపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం 800 కోట్లు మినహా యించి మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగాఇండ్లను నిర్మించు కోవచ్చునని అన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషి

### పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభు త్వం కృషి చేస్తుందని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొ న్నారు. గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొ న్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమత మయ్యారు. అలాంటి వారికి నేను నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" భరోసా ఇస్తోందని బీటెక్ రవి తెలిపారు. అనంతరం గురువారం పులివెందుల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బీటెక్ రవి ప్రజా దర్బార్ నిర్వహించగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ, ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారిక భరోసా కల్పిం చారు. కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గంగమ్మ జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా వరలక్ష్మి



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం పుత్తనవారి పల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు భీమిశెట్టి నారాయణ, సర్పంచ్ జంధ్యం సుభాషిణి, లక్ష్మయ్య ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు ఎంఎల్ఏ అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి గంగమ్మ జాతరలో పాల్గొని గంగమ్మ దగ్గర మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో వారు మాట్లాడు తూ గ్రామ ప్రజలందరూ గంగమ్మ దీవెనలతో సుఖంగా ఉండాలని ఆకాం క్షిస్తూ, గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్క రించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పుల్లంపేట మం డల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, జంధ్యం సుబ్రహ్మణ్యం, నరేష్, నేలపాటి రామ చంద్రయ్యనాయుడు, చుండు ఈశ్వర చంద్ర ప్రకాష్, కేసీనేని నారాయణ నాయుడు, పోలూరు కృష్ణమూర్తి, దేవం కొండ నరసింహులు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, రంగారెడ్డి, సురేంద్ర రెడ్డి,పోలు ప్రేమ కుమార్, నర్సాపురం శివాజీ, కుప్పాల మల్లికార్జున, కొండేటి చెంగయ్య, ప్రభాకర్, నాగరాజ యాదవ్ తెలుగుదేశం, జనసేన, బి.జె.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ కనెక్షన్ తొలగించాడని లైన్ మెన్ పై దాడి



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో మూడు నెలలుగా కరెంట్ బిల్ పెండింగ్‌లో ఉండడంతో విద్యుత్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పాపులర్ షూ షాప్ వెనక గాంధీ బజార్‌లో సలీం అనే వ్యక్తికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్‌ను జూనియర్ లైన్ మెన్ పారూఖ్ గురువారం ఉదయం 10 గంటలకు వెళ్లి విద్యుత్ కనెక్షన్ ను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న సలీం అనే వ్యక్తి సాయంత్రం 4.30 గంటల సమయంలో పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల విద్యుత్ కార్యాలయం వద్దకు వచ్చి జూనియర్ లైన్ మెన్ ఫారూఖ్ పై దాడి చేయడమే కాకుండా నీవు ఎవడు రా నా ఇంటికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్ కట్ చేయడానికి అంటూ నానా దుర్భాషలాడాడు.అక్కడే కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సలీం అనే వ్యక్తిని అడ్డుకోవడంతో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చిన పోలీసులు సలీం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ మేరకు విద్యుత్ శాఖ కార్యాలయ సిబ్బంది కూడా పోలీస్ స్టేషన్‌కు చేరుకొని జూనియర్ లైన్ మెన్‌కు మద్దతుగా నిలిచారు.

# భాకరాపేటలో ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు



సిద్దవటం, మేజర్‌న్యూస్ : సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట సమీపాన కడప చెన్నై రహదారి నందు గ్రామ దేవత ఎల్లమ్మ అమ్మవారికి గురువారం మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించారు అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరించి పూజలు చేశారు భాకరాపేట లో వెలసిన గ్రామ దేవత నడివీధి గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం కాలినడకన మహిళలు డప్పు వాయిద్యాలతో ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడి రైతు పంటలు సిరి సంపదలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలియజేశారు.

# విద్యార్థి ఎదుగుదలలో నైతిక విలువల పాత్ర కీలకం



తొండూరు మేజర్ న్యూస్ : విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగడంలో నైతిక విలువల పాత్ర ఎంతో కీలకమని పులివెందుల మానవత చైర్మన్ డి. వి. కొండారెడ్డి అన్నారు. తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం "విద్యార్థులు–నైతిక విలువలు" అనే అంశం పైన నిర్వహించిన వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతీ ప్రదాన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లల్లో శాంతి, సహనం, సహాయ గుణాలు అలవడేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, పెద్దల పట్ల గౌరవ భావంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు జయరాజ్, కార్యదర్శి గంగిరెడ్డి, డైరెక్టర్ విశ్వనాథ రెడ్డి, కన్వీనర్ బి. వి. క్రిష్ణారెడ్డి ప్రసంగించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన రాజకుల్లాయప్ప, సుమజ, మునిచేతన్ లకు విలువైన బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు జి. క్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జనసేన సామాన్యులకు భరోసా : నల్లంశెట్టి నాగార్జున




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ అంటే నేడు సామాన్యులకు, కార్యకర్తలకు ఒక భరోసా వంటిదని జమ్మలమడుగు జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. గురువారం పార్టీ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాల నమోదు కార్యక్రమంను స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గురువారం నుండి ఈ నెల 28 వరకు పది రోజుల పాటు జరుగుతుందన్నారు. జనసైనికులు అంటే పట్టుదల, ధైర్యసాహసాలు, పోరాటాలకి పెట్టింది పేరుగా ప్రజలు చెప్పుకుంటారన్నారు. మన భద్రత దృష్ట్యా మన కుటుంబాలకు భరోసా కల్పిస్తూ, మన నాయకుడు మన పోరాటపటిమకు ఒక దారి చూపిస్తూ, మనకీ క్రియాశీలక సభ్యత్వం అనే అవకాశం ఇచ్చారన్నారు. క్రియాశీలక సభ్యులు అంటే మన జనసేనాని ఆలోచనలను, భావాలను ప్రజలలోకి తీసుకుని వెళ్ళే ఒక సైనికుడు అని మన నాయకుడు పవన్ కళ్యాణ్ భావిస్తారన్నారు. జనసేన కుటుంబసభ్యులు, ప్రజల సమస్యలపై గళం విప్పి, మన హక్కులను ప్రశ్నిస్తూ, మన పార్టీ సిద్ధాంతాలను ఈకార్యక్రమంతో ముందుకు తీసుకుని వెళదామని తెలిపారు. జమ్మలమడుగు జనసైనికులు, నాయకులు, వీర మహిళ లు ప్రతీ ఒక్కరూ పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవలసిందిగా కోరుతున్నామన్నారు. సభ్యత్వానికి కావలసిన డాక్యుమెంట్లు ఆధార్ కార్డు, ఫోటో, నామిని ఆధార్ కార్డు, రూ.500 అమౌంట్, ఫోన్ నంబర్ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ పవన్ కుమార్ మరియు కాటమరాయుడు, ఉదయ్, ఎ. వినయ్, గైబుపీర్, సాయ్, శేషు, సాల్మన్, జావీద్, వినయ్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# సహజ వనరుల దోపిడీ

మొదటిపేజీ తరువాయి

హర్షం చేస్తున్నారని మాధవి రెడ్డి వెల్లడించారు. ఇలా ఐదేళ్ల వైసీపీ పాలనలో భూ దందాలు, ఆక్రమణలు, కుంభకోణాలు జరిగాయని తెలిపారు. వీటిని పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# తండ్రిని అంతమొందించిన తనయుడు

మొదటిపేజీ తరువాయి

అయితే సకాలంలో ఆ అప్పులు చెల్లించకపోవడంతో రుణదాతల నుంచి వేధింపులు అధికమయ్యాయి. ఈ క్రమంలో ఆస్తి పంపకాలు చేసి తన వాటా ఇవ్వాలని కొద్దిరోజులుగా తండ్రి చిన్న రెడ్డప్పరెడ్డిని పెద్ద కొడుకు రఘునాథ రెడ్డి వేధిస్తున్నాడు. చంద్రకళ సైతం కుమారులకు ఆస్తి పంపకాలు చెయ్యమని భర్తను కోరగ భర్త ఆమెను కొట్టి తరిమేసాడు.. ఈ క్రమంలో ఆమె బెంగుళూరులో ఉన్న చిన్న కుమారు శంకర్ రెడ్డి వద్దకు వెళ్లి పోయి ఉంటోంది. ఈ నేపథ్యంలో తండ్రి, కుమారుడు మధ్య ఆస్తి వివాదం ముదిరి గొడవలు తారాస్థాయికి చేరాయి. తండ్రిపై కక్ష పెంచుకున్న రఘునాథ రెడ్డి తండ్రిని ఎలాగైనా కడతేర్చి ఆస్తిలో బాట తీసుకుని అప్పులు తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. బుధవారం సాయంత్రం చిన్నరెడ్డప్పరెడ్డి స్థానిక బేవర్స్ కాలనీ వద్ద ఉన్న ఓ వెంచర్ లోకి వెళ్లి వాకింగ్ చేస్తుండగా పథకం ప్రకారం రఘునాథరెడ్డి తన తండ్రిని కారుతో ఢీకొట్టి హత్య చేశాడు. అనంతరం బెంగుళూరు లో ఉన్న తమ్ముడు శంకర్ రెడ్డికి ఫోన్ చేసి తండ్రిని చంపిన విషయం చెప్పాడు. దీంతో అతను హుటాహుటిన మదనపల్లె కు చేరుకుని పోలీసులకు సమాచారం అందించడంతో హత్య ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న టూటౌన్ సీఐ యువరాజ్, డిఎస్పీ ప్రసాద్ రెడ్డి పోలీసులు సంఘటనా చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. అనంతరం మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. వెంటనే నిందితుడు రఘునాథ్ రెడ్డి తీసుకొని విచారించగా ఆస్తిలో వాటా ఇవ్వలేదనే కక్షతో రఘునాథరెడ్డి తన తండ్రిని హత్య చేశాడని తేలడంతో చిన్న కుమారుడు శంకర్ రెడ్డి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# బద్వేల్‌లో ఉచిత డయాలసిస్ సెంటర్

డాక్టర్ రాంప్రసాద్.



బద్వేల్, మేజర్‌న్యూస్:బద్వేల్ పట్టణంలో స్థానిక క్లస్టర్ వైద్యశాలలో డయాలసిస్ విభాగములో కిడ్నీ బాధితులైన పేదలందరికీ ఉచితంగా చికిత్స అందించబడునని గవర్నమెంట్ హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ రాంప్రసాద్, రాహి కేర్ మేనేజర్ మంగలి సునీల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం స్థానిక బద్వేల్ డయాలసిస్ హాస్పిటల్లో వారు విలేకరులతో మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య మెమోరియల్ డయాలసిస్ ఆసుపత్రిలో కిడ్నీ బాధితులైన పేదలందరికీ రోజుకు 15 మందిపైగా డయాలసిస్ సేవలు వినియోగించుకుంటున్నారని, ఇంకా ఎక్కువ మందికి సేవ జరగాలంటే ఇంకా నాలుగు ఐదు మిషన్లు ఏర్పాటు చేస్తే బద్వేలు పరిసర ప్రాంతంలోని కిడ్నీ బాధితులైన పేదలందరూ దూర ప్రదేశాలకు పోవలసిన అవసరం లేకుండా ఇక్కడే సేవలను వినియోగించుకో వచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన శ్రీ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నందు గల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు 1 కె ర్యాలి నిర్వహిం చడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగ ప్రస్తుత పరిస్థితుల్లో వాహన ప్రమాదాలు అధికంగా అవుతున్నాయి అని వాటిలో దాదాపు హెల్మెట్ లేకుండా జరిగే ప్రమాదాలు చాలా అధికంగా ఉన్నాయి అని కావున ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ప్రయాణాలు చేయాలనే అంశం మీద ఈ ర్యాలీ జరిగింది . ఈ కార్యక్రమంలో కోర్ట్ స్టాఫ్ , ప్యానల్ లాయర్లు పాల్గొన్నారు .

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

మొదటిపేజీ తరువాయి

చేపడుతోంద న్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సై ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్ష ణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసు లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం సంబంధిత కేసుల అంశాలను ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ల ఆర్.డి.ఓ లు సంబందిత డిఎస్పీలు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, ఎస్సి కార్పొరేషన్, మైనరి కార్పొరేషన్ ఈడి డా.వి. బ్రహ్మయ్య, కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి

## లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రత్యూష



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ప్రమాదాల నివారణ కోసం హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రత్యూష పేర్కొన్నారు. కడప నగరంలో హెల్మెట్ వినియోగంపై గురువారం అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యూష మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తప్పని సరిగా హెల్మెట్ ను ఉపయోగించాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందన్నారు. రహదారి భద్రత నిబంధనల ప్రకారం హెల్మెట్ వినియోగించడం వల్ల ప్రాణాప్రాయం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్‌ను ఉపయోగించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కడప బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొగ్గుల గుర్రప్ప నాయుడు, తాలూకా సిఐ తిమ్మయ్య, శ్రీహరి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, న్యాయ సేవ సదన్ సిబ్బంది, పాత్రికేయులు, పారా లీగల్ వాలంటీర్స్ డిఫెన్స్ కౌన్సిల్స్ తదితరులు పాల్గొన్నారు.

# వై వి యు ఇన్‌చార్జి ఉపకులపతిగా ఆచార్య కృష్ణారెడ్డి



కడప వైవియూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతిగా ఆచార్యకే కృష్ణారెడ్డి నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఉత్తర్వులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17 విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకంలో భాగంగా వైవియుకు భౌతిక శాస్త్ర శాఖ సీనియర్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డిని ఎంపిక చేశారు. ఈయన ప్రముఖ పరిశోధకులు కాగా, విశ్వవిద్యాలయంలో సైన్స్ విభాగ డీన్‌గా, ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ప్రస్తుతం వైవీయూ దూర విద్యా కేంద్రం సంచాలకులుగా కొనసాగుతున్నారు. నూతన ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డి శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

**ఉపకుల పతికి సన్మానం**

యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతిగా ఆచార్య కృష్ణారెడ్డి నియామకం కావడంతో ప్రిన్సిపల్, ఇన్చార్జి రిజిస్టర్ ఎస్ రఘునాథ్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. నానో టెక్నాలజీ ప్రొఫెసర్ ఎం వి శంకర్, సహ ఆచార్యులు డా. వి రామకృష్ణ, డా. సుభోష్, డా. వసుగోవర్ధన్ రెడ్డి, డా ఆదినారాయణ రెడ్డి, బోధ నేతర సిబ్బంది ఘనంగా సత్కరించారు. పలువురు అధ్యాపకులు సిబ్బంది చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి : డాక్టర్ రాజేష్ కుమార్



చాపాడు మేజర్‌న్యూస్ : కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని చాపాడు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు రాజేష్ కుమార్, ఓబులేసు, మండల అభివృద్ధి అధికారి రంతుల్లయ్య తెలియజేశారు. నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోను అల్లాడుపల్లె సచివాలయం అల్లాడుపల్లెలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం జూలై 18 వ తేదీ నుండి ఆగస్టు నెల రెండవ తేదీ వరకు జరుగుతుందని డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామంలో కుష్టు వ్యాధికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సచివాలయం సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించి, ప్రజలకు కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, యంఈఓ వంశీ కృష్ణ, ఈఓ పి ఆర్ డి రాధకృష్ణవేణి, రూరల్ వాటర్ శాఖ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, హెల్త్ సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, సరస్వతీ,యంఎల్ హెచ్ పిలు, యే యన్ యం లు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా వరలక్ష్మి



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం పుత్తనవారి పల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు భీమిశెట్టి నారాయణ, సర్పంచ్ జంధ్యం సుభాషిణి, లక్ష్మయ్య ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు ఎంఎల్ఏ ఆరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ గంగమ్మ జాతరలో పాల్గొని గంగమ్మ దగ్గర మొక్కు బడులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ గంగమ్మ దీవెనలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, జంధ్యం సుబ్రహ్మణ్యం, నరేష్, నేలపాటి రామచంద్రయ్య నాయుడు, చుండు ఈశ్వరచంద్ర ప్రకాష్, కేసినేని నారాయణ నాయుడు, పోలూరు కృష్ణమూర్తి, దేవరకొండ నరసింహులు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, రంగారెడ్డి, సురేంద్ర రెడ్డి,పోలు ప్రేమ కుమార్, నర్సాపురం శివాజీ, కుప్పాల మల్లికార్జున, కొండేటి చెంగయ్య, కాకర్ల ప్రభాకర్, నాగరాజ యాదవ్ మరియు తెలుగుదేశం, జనసేన, బి.జె.పి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# మార్కెట్ షెడ్‌లోనే వ్యాపారాలు చేసుకోవాలి

## సూర్య వార్తకు స్పందన



జమ్ములమడుగు మేజర్‌న్యూస్ : పట్టణంలోని సంజామల మోటు కల మార్కెట్ షెడ్‌లో వ్యాపారాలు నిర్వహించాలని మున్సిపల్ అధికారులు మున్సిపల్ రెవెన్యూ అధికారి రాంబాబు, ఆర్.ఐ. అండ్ శాంటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తోపులు బండ్ల దగ్గర పోయి వాళ్లను హెచ్చరించారు. గురువారం సంజామల మోటు యందు వెజిటబుల్ మార్కెట్ షెడ్లలో కాకుండా రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ తోపుడు బండ్ల మీద విక్రయించు వ్యాపారస్తులకు మార్కెట్ యందు ఏర్పాటు చేసిన షెడ్ల యందు వ్యాపారాలు చేసుకొనవలసినదిగా తెలియజేశారు. అట్లు మార్కెట్ యందు వ్యాపారాలు కొనసాగించని వారి తోపుడు బండ్లను తొలగించబడునని అక్కడి వ్యాపారస్తులకు తెలియజేయడమైనది. ఈ విషయమై మున్సిపల్ రెవెన్యూ అధికారి రాంబాబు, ఆర్.ఐ. ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడండి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా యర్రగుంట్ల రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలని, కన్సల్టెటివ్ కమిటీ సభ్యులు మేకల హరినాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ నవీన్ కుమార్,టౌన్ ప్రకాశం, శ్రీనివాసరెడ్డిలతో కూడిన సభ్యులు గురువారం పనులు చేపట్టాలని సీనియర్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రెడ్డి తో మాట్లాడారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా చేపట్టి ప్లాట్‌ఫాం పను పూర్తి చేయాలన్నారు. స్టేషన్ మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పులివెందుల-రాయచోటి బైపాస్ రోడ్డు మార్గంలో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. గురువారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక శ్రీరామనగర్ గుట్ట ప్రాంతానికి చెందిన మల్లికార్జున టివిఎస్ టూవీలర్ షోరూంలో మెకానిక్ గా పని చేస్తున్నాడు. ఇతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో పనులు ముగించుకుని టివిఎస్ బైక్ పై ఇంటికి వెళ్లే క్రమంలో డివైడర్ ఢీకొని తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

# శ్రీ సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న అతికారి దినేష్



నందలూరు, మేజర్‌న్యూస్: నందలూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామిని జనసేన పార్టీ రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్ దర్శించుకున్నారు. శ్రీసౌమ్య నాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నందలూరు లోని శ్రీ సౌ మ్య నాథ స్వామి ఆలయానికి చేరుకొని అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇందులో భాగంగా ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కేదార్ బాబు, మస్తాన్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లోనూ రాణించాలి

## టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట,మేజర్‌న్యూస్: విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు ఫస్ట్ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన సందర్భంగా గురువారం జగన్ మోహన్ రాజు అతిథి గృహంలో క్రీడాకారులకు బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్, ఐడెంటిటీ కార్డులు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ రాజంపేట క్రీడాకారులు ఆత్మ రక్షణ విద్యలో అత్యున్నత స్థాయికి చేరుకోవడం అభినందనీయమని అన్నారు. నేటి సమాజంలో మార్షల్ ఆర్ట్స్ వంటి ఆత్మ రక్షణ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ప్రపంచం గర్వించదగ్గ దేశ పౌరులుగా నిలబడగలుగుతారని తెలియజేశారు. అకాడమీ గ్రాండ్ మాస్టర్ సునీల్ మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీన తిరుపతిలో జరిగిన బ్లాక్ బెల్ట్ పరీక్షలలో కె.గంగారాం, సి.చరణ్ కుమార్‌లు ప్రతిభ చూపి బ్లాక్ బెల్ట్ సాధించారని తెలిపారు. అనంతరం అకాడమీ ఆధ్వర్యంలో జగన్మోహన్ రాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డిఆర్ఎల్ మణి, మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, మాజీ మండలాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఒంటిమిట్ట మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, సిద్దవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, సుధాకర్ రాజు, ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, మాస్టర్లు టి.చంద్రశేఖర్, కె.గంగారాం, సి.చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తుందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పేర్కొన్నారు. కడప నగరం పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను గురువారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల వసతులు తదితర సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ చదవాలన్నదే ప్రభుత్వ ద్యేయమన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. చెప్పింది చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులు పరస్పర సోదరభావంతో మెలగాలన్నారు. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని, అలాగే క్రమశిక్షణతో చదువుకోవాలని ఆమె కోరారు. మంచి ఫలితాలు సాధిస్తే అటు కళాశాలకుఇటు తండ్రులకు పేరు ప్రఖ్యాతులు  తెచ్చిన వారవుతారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జుబే దాబేగం, ఆర్జెడి రవి, డిఈఓ వెంకటసుబ్బయ్య, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# వేములూరులో ఘనంగా మొహరం వేడుకలు

## మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం లోని వేములూరు గ్రామంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా పీర్ల పండుగ వేడుకలు నిర్వహిస్తున్నారు బుధవారం నుండి ప్రారంభమైన మొహరం వేడుకలు ఐదు రోజులు పాటు ఘనంగా జరుగుతున్నాయి వేములూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ , టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి  నూతనంగా రెండు పీర్లను తయారు చేయించారు ఆ పీర్లను బ్యాండు, డప్పు వాయిద్యాలతో గ్రామంలో ఉన్న పీర్ల కొట్టం దగ్గరకి తీసుకువచ్చి పూలమాలలతో అలంకరించారు గురువారం రాత్రి గ్రామం లో పీర్లను ఊరేగింపు నిర్వహించారు వేములూరులో దాదాపు 15 సంవత్సరాల తర్వాత పీర్ల పండుగ ను నిర్వహిస్తుండటంతో  ఐదు రోజులు పాటు పిల్లలు బంధువులతో గ్రామం లో పండుగ వాతావరణం నెలకొంది , చివరి రెండు రోజులు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో మొహరం పండుగను వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి తరలి వస్తున్నారు.

# జ్యోతిక్షేత్రంలో... భక్త పోరాటం..

## గుడి ముందా...? టైగర్ ముందా...?
## జ్యోతిక్షేత్రం పారెస్టు భూమా.. రెవెన్యూ భూమా..?
## ఆరునెలల్లో జ్యోతిక్షేత్రం లో గుడి నిర్మాణం
## పారెస్టు అధికారులు దూకుడు తగ్గించుకోవాలి



కాశినాయన మేజర్‌న్యూస్: చుట్టూ ఎత్తైనకొండలు,పచ్చనిచెట్లు వాటిపై కీల కీలరాగాల చప్పుళ్ళు చేసేపక్షులు,సెలయెరులా పారుతున్న వాగులతో భక్తులను మైమరపిస్తున్న  అందమైన కాశినాయన పరమపదించిన అందమైన జ్యోతిక్షేత్రంలో 11 సంవత్సరాలుగా పారెస్టు అధికారుల అత్యుత్సాహం, దుడుకు చర్యల కారణంగా ఆగిపోయింది. ఇదే నేడు అటవీశాఖ పాలకులపై భక్తుల పోరాటానికి శ్రీకారం చుట్టింది. గురువారం దాదాపు 400 మంది భక్తులతో కలిసి జ్యోతిపుణ్యక్షేత్రంలో కాశినాయన ఆలయనిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజ కవర్గ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి, మాజీఎమ్మెల్యే విజయమ్మ, బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగళ శశిభూషన్ రెడ్డి, బిజేపి అభ్యర్థి బొజ్జా రోశన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### గుడి ముందా...పులి ముందా ?

కాశినాయన పరమపదించిన జ్యోతి పుణ్యక్షేత్రంలోదాదాపు 30 ఎకరాల లో కాశినాయన ఆలయం, అన్నదాన సత్రాలు, వివిధ దేవాలయాలు, విడిది రూములు నిర్మాణం పనులు చేపట్టారు. అయితే పారెస్టు అధికారులు జ్యోతి క్షేత్రం నల్లమల అటవీప్రాంతం కావడం ఇందులో పులులు సంచరి స్తున్నాయని ఇది టైగర్ జోన్ కాబట్టి గుడినిర్మాణాలు చేయవద్దని అడ్డుకున్నారు. నిర్మించిన సత్రాలు, ఇతర త్రా కూలదోసేందుకు ఫిబ్రవరి 19న అటవీ కన్జర్వేటర్, బద్వేలు ఆర్డీఓ. పోలీసులు పారెస్టు అధికారులు 11 సంవత్సరాలు గా ఆలయ నిర్మాణం ఆగిపోయిందని,గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై సరైన రీతిలో స్పందించకపోవడం వలననే నేడు పోరాటానికి సిద్ధం కావాల్సి వచ్చింది. కాశినాయన గుడి 1995 వ సంవ త్సరంలో ఏర్పడితే గుడి నిర్మాణం లో పారెస్టు అధికారులు 2022లో టైగర్ జోన్ అంటూ లొల్లి పెట్టి నిర్మాణం ఆపారన్నారు. మొదట ఇది పారెస్టు భూమా.. రెవెన్యూ  భూమా అనేది ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం ద్వారా డివిజనల్ కేంద్రాలకు పెట్టి తెలుసుకోవాలన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ,మాజీ ఎమ్మెల్యేలు, అన్నిపార్టీల నేతలు, కాశినాయన భక్తులతో కలసి కమిటీ రూపొందించి కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేద్దామన్నారు. ఆరు నెలల్లోపల గుడి నిర్మాణం చేపట్టి అందరికి అందుబాటులోకి తెస్తామన్నారు. దేవాదాయ ధర్మాదాయ, పారెస్టు మంత్రుల ద్వారా కేంద్ర అటవీశాఖ మంత్రిపై ఒత్తిడి తెచ్చి అనుమతులు తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, నారాయణ రెడ్డి, టీడీపీ నాయకులు గురివిరెడ్డి, రవీంద్రారెడ్డి, టీడీపి, బిజెపి కార్యకర్తలు, కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థమై అభివృద్ధి పనులకు శ్రీకారం

ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఓబులవారిపల్లి  మండలం  ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మొట్టమొదటి సారిగా రైల్వే కోడూరు టిడిపి  ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి  సతీమణి ముక్కా వరలక్ష్మి  తనయుడు ముక్కా విశాల్‌రెడ్డి  రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ టెంకాయ కొట్టి భూమి పూజ నిర్వహించి సిమెంటు రోడ్డు ను ప్రారంభించారు అనంతరం సీసీ రోడ్డు నిర్మాణానికి 12 లక్షలు రూపాయలు గ్రౌండ్ లెవెలింగ్ 2 లక్షల రూపాయలు స్టేజ్ కు నల్ల బండలు 3 లక్షల రూపాయలు స్టేజికి రేకులు 2 లక్షల రూపాయలు వ్యాయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం  ఎమ్మెల్యే హాలో శ్రీధర్ ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ  శారద ప్రిన్సిపాల్ హరిత  ప్రసాద్ రమణ రాజు జూనియర్ కళాశాల స్టాప్, ఎన్డీఏ కోట  నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలి

## ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలి
## విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
## విధులు నిస్పక్షపాతంగా నిర్వర్తించాలి
## చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకూడదు
## నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్.పి  వి.హర్షవర్ధన్ రాజు




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: పోలీసు వృత్తిపట్ల నిబద్దత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్.పి  వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు  మాట్లాడుతూ ప్రజల మధ్యఉంటూ ప్రభావవంతంగా విధులు నిర్వర్తించే 'విజిబుల్ పోలీసింగ్' పై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) లో వచ్చే ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకూడదని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో అందరూ ప్రజలకు జవాబుదారీగా ఉంటూ చట్టపరిధిలో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లు, వాటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామాలకు వెళ్ళినపుడు మీ వంతు సామాజిక బాధ్యతగా స్కూళ్లలో విద్యార్థులతో తరచుగా మాట్లాడుతూ వారిని సమాజంలో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ శ్జి.వెంకట రాముడు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి శ్రీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐలు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.



www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా
నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్,  దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్,  వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం,  దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622,  9491490468, 8897594213

# దళితులపై దాడులు ఆపకపోతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం

## కడప జిల్లా దళిత ఫోరం చైర్మన్ భూషి పాటి కిశోర్‌కుమార్



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్ : దళితులపై దాడులు ఆపకు పోతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమని పెన్న పేరూరు దళితుడు కదిరి ప్రభాకర్ ఏం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని కడప జిల్లా దళిత ఫోరం చైర్మన్ భూషి పాటి కిశోర్ కుమార్ హెచ్చరించారు గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో దళిత ఫోరం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో "దళితులపై దాడు లు తీసుకోవాల్సిన చర్యలు" అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కిశోర్ కుమార్ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరుకు చెందిన దళితుడు కదిరి ప్రభాకర్ పై వేడి నూనె తో దాడి జరిగి పది రోజులు కావస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూం మంత్రి వంగల పూడి అనిత ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక రుగ్మతలు, అసమానతలు తొలగించేందుకు పాలకులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు బిఎస్పీ నాయకులు సగిలి గుర్రప్ప మాట్లాడుతూ పాలకులు మారినా ప్రభు త్వాలు మారినా దళితులు, బడుగు వర్గాల ప్రజలు పై శారీరకంగా, మానసికంగా, అంటరానితనం, అస్పృశ్యత కొనసాగుతోం దిని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ ఫోరం కన్వీనర్ జె వి రమణ మాట్లాడుతూ తాము పెన్న పేరూరును సందర్శించి వివరాలు అడిగామని అయితే ఇంతవరకు ఆ గ్రామానికి, పోలీసులు కానీ , ప్రభుత్వ అధికారులు పోక పోవడం వల్ల దళితుల పట్ల వారి నిర్లక్ష్యం అర్థమవు తోందిని చెప్పారు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున మాట్లాడుతూ బాధితుడు ప్రభాకర్‌కు మెరుగైన వైద్యం అందించి ఆ కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు టిడిపి దళిత నాయ కుడు కొండా సుబ్బయ్య మాట్లాడుతూ బాధితుడు ప్రభాకర్ నీరసంతో అరుగు మీద కూర్చున్నంత మాత్రాన ఇలాంటి దాడులకు దిగడం సరైంది కాదన్నారు సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిపిఎం నాయకులు రామ్మోహన్, హేతు వాద సంఘం నాయకులు సిఆర్వీ ప్రసాద్ గ్రేటర్ రాయల సీమ నాయకులు బిందెల ఓబయ్య మాట్లాడారు. సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు డబ్ల్యూ రాము, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కె మునె య్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి స్వర్ణ లక్ష్మీ నారాయణ, వెంకట రమణ, రవికుమార్,అంజి, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు

# వన్ కె వాక్



బద్వేల్ మేజర్ న్యూస్ "హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ మండల న్యాయ సేవ అధికార సంస్థల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి ఆదేశానుసారంగా న్యాయ సేవాధి కార సంస్థ, కడప సహకారంతో ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగిం చడంపై అవగాహన నిమిత్తం గురువారం బద్వేలు స్థానిక కోర్టు ప్రాంగణము నుంచి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వరకు వన్ కే వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీఅండ్ పీజీ కళాశాల వెంకట సాయి కృష్ణ కోర్ట్ అడ్వకేట్ లు పారాలిగల్ వాలంటరలు, కోర్టు కానిస్టేబుల్స్, రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు తదుపరులు పాల్గొన్నారు.

# పోలి ఎస్టీ కాలనీలో విద్యాసామగ్రి పంపి



రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేటలోని పోలీ గ్రామంలో ఎస్టీ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరసింహ రాజు ఆర్థిక సహకారంతో పిల్లలకు విద్యా సామగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పిల్లలు దాతల ఇచ్చిన సహకారంను అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని, పోలి ఎస్టి కాలనీ గత 20 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి సహకారంతో ప్రతి సంవత్సరం కూడా పిల్లలకు విద్యా సామాగ్రి పంపడం చాలా మంచి పరిణామమని వారన్నారు. పిల్లలందరూ కూడా మంచి క్రమశిక్షణతో టీచర్స్ చెప్పిన పాఠాలు సక్రమంగా విని మంచి పౌరులుగా తయారయ్యి, సమాజానికి దేశానికి ఉపయోగపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పిడికిట్టి సంతోష్, కోశాధికారి నరసింహ, లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్లా పెనిగల పాటి చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రమణ పాల్గొన్నారు.

# హెల్మెట్ పై అవగాహన సదస్సు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్ నందు టోల్ గేట్ వరకు హెల్మెట్ వాడకంపై ప్రత్యేక అవగాహన కార్య క్రమాన్ని, రైల్వే కోడూరు ఎస్సై డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల చెందిన విద్యార్థులు హెల్మెట్ వాడకం అన్నిటికీ మంచిదని ప్రమాదం నుండి తప్పించుకోవచ్చని నినాదాలు చేశారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడితే ప్రమాదాలను జయించవచ్చని రైల్వేకోడూరు ఎస్సై డాక్టర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో విసుగెత్తుతోన్న ప్రజలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు సీఐటీయూ అధ్యక్ష కార్య దర్శులు జి ఏసుదాసు దాసరి విజయ్ ఎన్జీ హెూమ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ జమ్మలమడుగు సంబంధిత పరిసర మండలాలలో రాత్రి పగలు తేడా లేకుండా. కరెంటు కోతలు పెడుతున్న సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జమ్మలమడుగు పట్టణంలో రాత్రి పగలు తేడా లేకుండా గంటల తరబడి కరెంటు పోవడంతో అన్ని హాస్పిటల్స్‌లో ఉన్న రోగులు మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందిఅని అన్నారు. కరెంటు అధికారులకు రోజు శనివారమే అవుతుం దని. ప్రజలు మండిపడుతున్నారని అన్నారు. చిన్నపాటి గాలి వర్షం వచ్చిన గంటల తరబడి కరెంటు రాదు అని అన్నారు.కరెంటు కోతల వల్ల. రైతులకు. దుకాణాల దారులకు.ప్రభుత్వ ఆఫీసులలో పనిచేస్తున్న అధికారులు. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ప్రజలు ఎవరైనా. సమాచారం కోసం. సంబంధిత కరెంటు ఆఫీసుకు ఫోన్ చేస్తే సమాధానం ఉండదు. లైన్మెన్ కు ఫోన్ చేస్తే.పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. కరెంటు బిల్లులు చూస్తేనేమో ప్రజలకు హార్ట్ ఎటాక్ వస్తుంది పగలంతా పనిచేసి ఇంటికి వచ్చేలోపే కరెంటు పోతుంది అని అన్నారు. కార్యక్రమంలో బాబు, శీను, శేఖర్ పాల్గొన్నారు.

# పైడికాల్వ విజయ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి



వేంపల్లె మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ క్రికెట్ సెలెక్టర్ పైడి కాల్వ విజయ్ కుమార్ పై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని నేతి గురు ప్రసాద్ కోరారు. గురువారం కడప నగరంలోని జిల్లా క్రికెట్ అసోసి యేషన్ సెక్రటరీ అవ్వారు రెడ్డి ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరుపున తన కుమారుడు నేతి గురు చరణ్ క్రికెట్ పోటీలు ఆడుతున్నట్లు చెప్పారు. అండర్ 19 రాష్ట్ర స్థాయిలో క్రికెట్ పోటీల్లో ఆగిస్తానని తన కుమారుడునికి విజయ్‌కుమార్ ఆశ చూపి రూ 10 వేలు డబ్బులను దోచుకున్నాడనీ, కడప క్రికెటర్‌లకు అన్యాయం చేసి హైదరాబాద్ క్రికెటర్లు వద్ద డబ్బులు తీసుకొని వారితో క్రికెట్ ను ఆడిస్తున్నట్లు చెప్పారు. కడప జిల్లా క్రికెటర్లుకు ఇతని వల్ల పూర్తి అన్యాయం జరుగుతున్నది తక్షణం పైడికాల్వ విజయ్ కుమార్‌ను క్రికెట్ బాధ్యతల నుంచి తొలగించి కడప క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు.

# పక్కదారి పడుతున్న ప్రజా సమస్యలు

## రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



రాజంపేట, మేజర్ న్యూస్: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలను పక్కనపెట్టి, వైసీపీ పార్టీల నాయకులపై కార్యకర్తలపై దాడులు చేసేందుకే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి తెలియజేశారు. గురువారం వైఎస్సార్సీపీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నెలలోనే టీడీపి కార్యకర్తలపై దాడులు హత్యలు అమానుషం అని మేడా అన్నారు. నిన్న వినుకొండ టీడీపి కార్యకర్తల చేతిలో హత్యకు గురైన రషీద్ మృతి ప్రతి ఒక్కరిని కలచి వేస్తోందనీ అన్నారు. ఇది అత్యంత పాశవిక, అనాగరిక చర్య అని చంద్రబాబు నాయుడుకి పాలన చేయమని ప్రజలు రాష్ట్రాన్ని అప్పజెప్పా రనీ, ఇలా హత్యా రాజకీయాలతో రాష్ట్రాన్ని శ్మశానం చేయమని టీడీపి కూటమికి అప్పజెప్పలేదు అని అన్నారు. పుంగనూరులో మా ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్పలపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను అని అన్నారు. రషీద్ కుటుం బానికి అన్ని విధాలుగా అండగా వుంటామని, మా పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్పల పై దాడి ప్రజాస్వామ్యానికి విరుద్ధం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాంతి భద్రతలను అదుపులో పెట్టి గౌరవప్రదమైన పాలన చేయాలని సూచిస్తున్నానని అన్నారు.

# మట్టి అక్రమ రవాణాను అడ్డుకున్న టిడిపి నాయకులు

కురబలకోట, మేజర్ న్యూస్ మండలంలోని వైసీపీ నాయకుల అక్రమ మట్టి రవాణాను టిడిపి నాయకులు అడ్డుకున్నారు. కుర బలకోట మండలం నంద్దిరెడ్డి గారి పల్లి పంచాయతీ సర్కార్ తోపులో ఒక ఇటుకల బట్టికి వైసిపి నాయ కుడు అక్రమ మట్టి మైనింగ్ మాఫియా జరుగుతుంటే తంబళ్లపల్లి ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్ల మెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు మోదం శివకుమార్. కురబలకోట మండల నాయకులు ఆంగళ్ళు గ్రామకమిటీ అధ్యక్షులు ఎన్ బాలకృష్ణారెడ్డి, నార్లపల్లి శివారెడ్డి,సుధాకర్ రెడ్డి, నాగప్రదీప్, గుడేభూపతి, టిడిపి నాయకులు కార్య కర్తలు అక్ర మైనింగ్ జరగకుండా అడ్డుకున్నారు. ఆ వాహనాల్ని పోలీసు వారికి అప్పజెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని టిడిపి నాయకులకు చెప్పినట్లు వారు తెలిపారు. ఐదేళ్లు వైసిపి నాయకులు అక్రమ ఇసుక రవాణాతో కోట్లు దండుకున్నారు. మట్టిని సైతం దోచేశారు. సామాన్య ప్రజలకు దక్కకుండా ఇబ్బందులు పెట్టారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇసుక మట్టి ప్రజలకు ఉచితంగా దక్కాలన్నదే మా లక్ష్యం అని మోడెమ్ శివకుమార్ విలేకరులతో అన్నారు. ఇకమీదట ఎక్కడ ఇసుక మట్టి అక్రమ రవాణా జరిగిన పోలీసులకు స్వాధీనం పరిచి వాహనాలను సీజ్ చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# పాఠశాలకు వసతులు కల్పించండి



ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఖాజీపేటలోని కే.సుంకేసుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వసతులు కల్పించాలని కే.సుంకేసుల గ్రామ ప్రజలు వాపోతున్నారు పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు పెరగాయని చిన్నారులకు చదువుతో పాటు ఆటలు కూడా అవసరమని ఆడుకునేందుకు ఆట ప్రాంగణం లేక గడ్డి ఆపిచ్చి మొక్కల్లోనే ఆడుకుంటున్నారు పాఠశాలకు చుట్టూ ప్రహరీ లేకపోవడంతో విషపురుగులు కీటకాలు సంచరిస్తున్నాయని కంపచెట్లు ఉండ టంతో స్థానికులు మలమూత్రాల విసర్జించడంతో దుర్వాసన వెదజల్లు తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# పైపులైనుకు మరమ్మత్తులు



సుండుపల్లి మేజర్ న్యూస్ మండల కేంద్రానికి తాగునీటి సరఫరా చేసే పైపు లైన్లకు మరమ్మతులు చేసినట్లు కార్యదర్శి సురేష్ బాబు తెలిపారు. రెండు రోజుల క్రితం అగ్రహారంగుట్ట వద్ద పైపులైన దెబ్బతిని నీరు వృధాగా పోవడంతో పాటు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నా మని గ్రామస్తుల సూచన మేరకు గురువారం అగ్రహారం గుట్ట వద్ద అలాగే మరొక ప్రాంతంలో దెబ్బతిన్న పైపులను తొలగించి నూతన పైపులు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా పునరుద్ధరించినట్లు ఆయన తెలియజేశారు.

## పోరుమామిళ్లలో మొహరం వేడుకలు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో గురువారం మొహరం పండుగ ముగింపు రోజు ఘనంగా జరిగింది. పట్టణంలోని మెయిన్ బజార్ ,ఉద్దికట్ట వీధి, ముస్లిం కోట వీధులలోని గుమ్మటాలను కమిటీ వారు అందంగా అలంకరించారు ఈ మూడు గుమ్మటాలు మరియు పీర్లను వైశ్య బజార్ ప్రధాన రహదారి నుండి సాంప్రదాయ ప్రకారం ఊరేగించడం జరిగింది. ప్రకాశం నెల్లూరు ప్రాంతాలనుండి ప్రజలు వేల సంఖ్యలో మొహరం పండుగను వీక్షించుటకు తరలివచ్చారు. మహిళలు ఈ వేడుకలలో అధికంగా పాల్గొన్నారు. భక్తులు గుమ్మటాలు మరియు పీర్ల చుట్టూ తిరుగుతూ తమ మొక్కులను తీర్చుకున్నారు. సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సైలు తిమోతి, నాగ మురళి, ఖాజాహుస్సేన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లెల లో దోమల నివారణ కొరకు ఏ.సి.యం. పిచికారీ



తొండూరు,మేజర్‌న్యూస్ : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లెల యస్.సి కాలనీ లో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ మరియు సైఫోనోథ్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మట్లాడుతూ వర్షాలు పడుతూ ఉండటంతో ముందుస్తూ జాగ్రత్తగా ఈ కార్యక్రమము నిర్వహించడమైనది. అలాగే లార్వా నిర్మూలన కొరకు నీటి నిల్వలలో అబేట్ పిచికారి చేసి, మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. అలాగే ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యెక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య అన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతి కార్యదర్శి. బాలరాముడు ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి. ఆశా కార్యకర్త. వీర జ్యోతి పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

### సమావేశంలో కలెక్టర్ లోతేటి శివశంకర్



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ డిఐఈపిసి సభ్యులను ఆదేశించా రు.గురువారం కలెక ్టరేట్ లోని బోర్డు రూమ్ లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరచాలన్నారు. పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని.. ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురా వాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఆ దిశగా.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడడంతో పాటు.. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వా లన్నారు. కొత్తగా పారిశ్రా మిక రంగంలోకి అడుగిడా లనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు సహకరిం చాలన్నారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2020-23 ప్రకారం బడుగు వికాసం ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 3 యూనిట్లకు 10.57 లక్షలు రాయితీ ఇవ్వగా పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2023 -27 బడుగు వికాసం ఎస్సీ,ఎస్టీ క్యాటగిరీకి సంబంధించి 70 యూనిట్లకు గాను 1020.49 లక్షల రాయితీకి ఆమోదం తెలిపగా, జెనరల్ , ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు పవర్ కాస్ట్ రియంబర్స్మెంట్,ఇంట్రెస్ట్ సబ్సిడీ రియంబర్స్మెంట్ కి సంబంధించి 27 యూనిట్లకు గాను 68.56 లక్షలు కలిపి. మొత్తం 100 యూనిట్లకు గాను.. రూ.1099.62లక్షల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్‌కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావే శంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, ఐ పివోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్ధన్, డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ ధర్మారావు, డిపిఓ ప్రభాకర్, డిటిఓ మీరా కుమార్ ప్రసాద్, డిక్కీ కోఆర్డినేటర్ శివ శంకర్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించాలి

### జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి




కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొ న్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధ్యక్షత న పిసి పీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై..సమావేశం జరిగింది. డిఎంహెచ్ఓ డా. కె. నాగ రాజు, పిసి పీఎన్డిటీ జిల్లా నోడల్ అధికారి డా. ఉమ మహేశ్వర కుమా ర్. సంబంధిత అధికారులతో డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రప్రియేట్ అథా రిటీ (డీఎల్ ఎంఎంఏఏ) కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ బాలల లింగ నిస్పతిని గమ నిస్తే బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలకు కారకులైన వారికి చట్టపరమైన శిక్షను కూడా విధించడం జరుగుతోందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహ త్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ప్రస్తుతం బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై బాల్య వివాహాలను ఆపాలని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్న ట్లు తెలిసిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు. బాల్య వివాహాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూన హత్యలకు సహక రించిన వారికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పిసి పీఎన్డిటీ సభ్యులు అయిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి , డిసి హెచ్ ఎస్ హిమదేవి, పోలీసు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# సందడిగా సాగిన పీర్ల ఊరేగింపు

### జనసంద్రమైన అర్కటవేముల గ్రామం



రాజుపాళెంమేజర్ న్యూస్: మొహరం పండుగ సందర్భంగా ఎంతో సందడిగా గురువారం అర్కటవేముల గ్రామంలో పీర్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. రెండు పీర్ల చావడిలో ఓల్ కొండన్న స్వామి వార్ల పీర్లను ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో పీర్లను ఎత్తుకొని తప్పెట్లు మేళతాళాల మధ్య పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. హిందూ ముస్లింలు ఐకమత్యంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని పుర వీధుల గుండా సాగిన పీర్ల ఊరేగింపులో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వివిధ వేషధారణలతో ఎంతో ఉత్సాహంగా ఊరేగింపు జరిపారు కొద్దిసేపు తర్వాత వర్షం మొదలైన వర్షంలోనే తడుస్తూ పీర్ల ఊరేగింపు జరిగిం ది పూర్వం నుండి ఈ గ్రామంలో జరిగే పీర్ల ఊరేగింపు విశేషంగా చెప్పుకుంటారు



## కలెక్టర్ శివశంకర్ లోతేటిను కలసిన మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బిర్రుచెన్నయ్య



ఖాజీపేట మేజర్ న్యూస్ : మాల మహానాడు కడప జిల్లా ఉపాధ్యక్షుడు బిర్రు. చెన్నయ్య బుధవారం రోజున కలెక్టర్ ఛాంబర్ లో కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్చాన్ని అందించారు అనంతరం కడప జిల్లాలో నెలకొన్న ఎస్సీ ఎస్టీ సమస్యలను గురించి కలెక్టర్ కు నివేదికను ఇచ్చామన్నారు కడప జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా మాల మహానాడు కడప జిల్లా ఉపాధ్యక్షుడు బిర్రు.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ముగ్గురు విద్యార్థినిలు ఆత్మహత్యా యత్నం

### కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఘటన

### చదువు కోవడం ఇష్టం లేకనే ఇలా చేశామన్న విద్యార్థినిలు

### విద్యార్థినిలను పరామర్శించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

### కౌన్సిలింగ్ ఇవ్వాలని డాక్టర్లు, ఉపాధ్యాయులకు సూచించిన ఎమ్మెల్యే

మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : హాస్టల్లో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుకుంటున్న విద్యార్థినిలు అధిక మోతాదులో మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన బుధవారం రాత్రి కురబలకోట మండలంలో చోటుచేసుకుంది. విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, ముదివేడు సమీపంలో ఉన్న కస్తూరిబా గురుకుల పాఠశాల పాఠశాలలో సిటియం కు చెందిన హరినాథ్, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె హర్షిత, మదనపల్లె అనుపగుట్టకు చెందిన సురేంద్ర, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె సంజన, కదిరికి చెందిన పద్మావతి కుమార్తె రెడ్డి జాహ్నవి లు 9వ తరగతి చదువుతున్నారు. వీరితో పాటే చదువుతున్న మరో విద్యార్థిని మదనపల్లె కు చెందిన యశశ్విత రెండు వారాల క్రితం టీసీ తీసుకుని ఇంటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి వీరికి చదువుకోవడం ఇష్టం లేకుండా పోయింది. తాము కూడా ఇంటికి వెళ్లి పోవాలని ఆలోచన చేశారు. అయితే ఎందుకు తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. బుధవారం సాయంత్రం తమ వద్ద ఉన్న పారాసెటమాల్, డైక్లోఫినాక్ మాత్రలను ఒక్కొక్కరు 10 చొప్పున తీసుకున్నారు. రాత్రి పడుకునే సమయంలో వీరికి ఒక్కసారిగా వాంతులు రావడంతో పాఠశాలలోని వార్డెన్, స్టాఫ్ నర్స్, తోటి విద్యార్థినిలు ఆందోళనకు గురయ్యారు. వెనువెంటనే విద్యార్థినిలను మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎలాంటి అపాయం లేదని వారిని ఆసుపత్రి లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ భాష గురువారం సర్వజన బోధన ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న విద్యార్థినిలను పరామర్శించారు. ఎందుకోసం ఇలా చేశారని వారిని విచారించగా తమకు ఈ పాఠశాలలో చదువుకోవడం ఇష్టం లేక ఇలా చేశామని చెప్పుకొచ్చారు. ఇలా చేయడం మంచి పద్ధతి కాదని



ఎమ్మెల్యే విద్యార్థినిలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా అక్కడి డాక్టర్లకు పిలిచి విద్యార్థినిలకు మంచి వైద్యం చేయాలని, అదేవిధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులతో సైతం మాట్లాడిన ఎమ్మెల్యే పిల్లలను ఎక్కువ ఒత్తిడి చేయొద్దని, కొద్ది రోజులు మీ వద్ద పెట్టుకొని సర్ది చెప్పి ఆ తర్వాతనే స్కూల్ కు పంపమని తెలియజేశారు. సంఘటన తెలుసుకున్న కురబలకోట ఎంఈఓ, మదనపల్లె ఎంఈఓ లు వెళ్లి బాధిత విద్యార్థినిలను ఆస్పత్రిలో పరామర్శించి ధైర్యం చెప్పారు. డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్ సైతం విద్యార్థినిలు, స్టాఫ్ నర్సు భానుప్రియ, తల్లిదండ్రులను విచారించి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు.


# ముగ్గురు విద్యార్థినిలు ఆత్మహత్యా యత్నం

### కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఘటన

### చదువు కోవడం ఇష్టం లేకనే ఇలా చేశామన్న విద్యార్థినిలు

### విద్యార్థినిలను పరామర్శించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

### కౌన్సిలింగ్ ఇవ్వాలని డాక్టర్లు, ఉపాధ్యాయులకు సూచించిన ఎమ్మెల్యే

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : హాస్టల్లో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుకుంటున్న విద్యార్థినిలు అధిక మోతాదులో మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన బుధవారం రాత్రి కురబలకోట మండలంలో చోటుచేసుకుంది. విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, ముదివేడు సమీపంలో ఉన్న కస్తూరిబా గురుకుల పాఠశాల పాఠశాలలో సిటియం కు చెందిన హరినాథ్, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె హర్షిత, మదనపల్లె అనుపగుట్టకు చెందిన సురేంద్ర, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె సంజన, కదిరికి చెందిన పద్మావతి కుమార్తె రెడ్డి జాహ్నవి లు 9వ తరగతి చదువుతున్నారు. వీరితో పాటే చదువుతున్న మరో విద్యార్థిని మదనపల్లె కు చెందిన యశశ్విత రెండు వారాల క్రితం టీసీ తీసుకుని ఇంటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి వీరికి చదువుకోవడం ఇష్టం లేకుండా పోయింది. తాము కూడా ఇంటికి వెళ్లి పోవాలని ఆలోచన చేశారు. అయితే





ఎందుకు తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. బుధవారం సాయంత్రం తమ వద్ద ఉన్న పారాసెటమాల్, డైక్లోఫినాక్ మాత్రలను ఒక్కొక్కరు 10 చొప్పున తీసుకున్నారు. రాత్రి పడుకునే సమయంలో వీరికి ఒక్కసారిగా వాంతులు రావడంతో పాఠశాలలోని వార్డెన్, స్టాఫ్ నర్స్, తోటి విద్యార్థినిలు ఆందోళనకు గురయ్యారు. వెనువెంటనే విద్యార్థినిలను మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎలాంటి అపాయం లేదని వారిని ఆసుపత్రి లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ భాష గురువారం సర్వజన బోధన ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న విద్యార్థినిలను పరామర్శించారు. ఎందుకోసం ఇలా చేశారని వారిని విచారించగా తమకు ఈ పాఠశాలలో చదువుకోవడం ఇష్టం లేక ఇలా చేశామని చెప్పుకొచ్చారు. ఇలా చేయడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే విద్యార్థినిలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా అక్కడి డాక్టర్లకు పిలిచి విద్యార్థినిలకు మంచి వైద్యం చేయాలని, అదేవిధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులతో సైతం మాట్లాడిన ఎమ్మెల్యే పిల్లలను ఎక్కువ ఒత్తిడి చేయొద్దని, కొద్ది రోజులు మీ వద్ద పెట్టుకొని సర్ది చెప్పి ఆ తర్వాతనే స్కూల్ కు పంపమని తెలియజేశారు. సంఘటన తెలుసుకున్న కురబలకోట ఎంఈఓ, మదనపల్లె ఎంఈఓ లు వెళ్లి బాధిత విద్యార్థినిలను ఆస్పత్రిలో పరామర్శించి ధైర్యం చెప్పారు. డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్ సైతం విద్యార్థినిలు, స్టాఫ్ నర్సు భానుప్రియ, తల్లిదండ్రులను విచారించి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు.


# మంచి చిత్రాలకే ప్రజా ఆదరణ

కడప కల్చరల్ మేజర్‌న్యూస్: తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల రెండు ఛానళ్లు జీ తెలుగు, జీ సినిమాలు తమ ప్రేక్షకులను అల రించడానికి మరోసారి సిద్ధమయ్యాయి. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు ఎనలేని వినోదం పంచుతున్న ఈ ఛానల్స్ మరోసారి బ్లాక్‌బస్టర్ సినిమాలతో ఈ వారాంతంలో అలరించేందుకు సిద్ధమ య్యాయి. జులై 20 శనివారం సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో డీడీ రిటర్న్స్ (భూతాల బంగ్లా), జులై 21 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో గామి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్నాయి! హారర్ కామెడీ సినిమాగా ప్రేక్షకులను అలరించిన వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ వారాంతంలో జీ సినిమాలు, జీ తెలుగులో ప్రసారం కానున్న డీడీ రిటర్న్స్, గామి సినిమాలను చూడాలన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీలే పట్టుకొమ్మలు

### ఉపసర్పంచ్ బైగారి భారతి రాజా నాయుడు వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధికి పంచాయతీలే పట్టుకొమ్మలని కురువంక ఉపసర్పంచ్ బైగారి భారతి రాజా నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా వేంపల్లె,కురవంక పంచాయతీల్లో పర్యటించి అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారన్నారు.వేంపల్లి పంచాయతీ తమ సొంత పంచాయతీ అన్నారు.ఆ పంచాయతీ ప్రజలతో బైగారి కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేశారు.ఎమ్మెల్యే సహకారంతో రెండు పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.వేంపల్లి పంచాయతీ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతా మన్నారు.ఇకపోతే భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో ముఖ్యమైం దన్నారు. బల్వంత్ రాయ్ మెహతా,అశోక్ మెహతాలు పంచాయతీరాజ్ వ్యవస్థను ఎంతో పటిష్టంగా రూపొందించారన్నారు.అయితే గత వైసిపి ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు.దీంతో పంచాయతీల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.అయితే ఇటీవల రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖమంత్రి పవన్ కళ్యాణ్ సర్పంచులకు మళ్లీ సర్వాధికారాలు అప్పగిస్తామని తెలియజేయడం శుభసూచకమన్నారు.రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీల అభివృద్ధి కీలకమని వారు వెల్లడించారు.

# పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని కాపాడుదాం

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె,మేజర్‌న్యూస్ : పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.గురువారం నీరుగట్టువారిపల్లి, ఎస్బిఐ కాలనీ ఎక్స్టెన్షన్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ కాలుష్యం అధికమై మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు.ఈ తరుణంలో పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించే దుకు పదివేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ప్రతివారం పట్టణంలో ఏదో ఒక ప్రాంతంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులతో పాటు ప్రజలపైన ఉందన్నారు.ఈ మొక్కలు నాటే మహా యజ్ఞంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల,టిడిపి నాయకులు కమలా మర్రి కృష్ణ,నాగూర్ వలి,కంచర్ల మల్లికార్జున నాయుడు,యర్రబల్లి వెంకట రమణారెడ్డి, సహదేవ నాయుడు,బాలమాలి శేఖర్,దుబ్బిగాళ్ల భాస్కర్, మర్రిపాటి రమేష్ బాబు,విశ్వనాథ్,బి.శ్రీరాములు,పూలకుంట్ల హరిబాబు,బాలు పవర్ స్టార్,మంజు మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.